


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 08 ఆగస్టు 2025

పేజిలు 16




చేనేత రంగాన్ని పూర్తి స్థాయిలో

# అభివృద్ధి చేస్తాం..


ధర్మవరం చేనేతకు మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ - త్వరలో భూమి పూజ
: మంత్రి సత్యకుమార్

నేతన్న నేస్తం కింద అర్హులకు రూ.25 వేలు : పరిటాల శ్రీరామ్

సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తున్న కూటమి ప్రభుత్వం
: చిలకం మధుసూదన్ రెడ్డి

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:

**వారసత్వ సంపదగా నిలిచిన చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఆరోగ్య సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ..లు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం కదిరి గేటు వద్ద ఉన్న నేతన్న విగ్రహం సమీపంలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య, సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.**



మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు వంటి పథకాలు ప్రజలకు నేరుగా లాభం చేకూర్చుతున్నాయని వివరించారు. చేనేత మగ్గాల కోసం 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

ప్రభుత్వం ప్రతి అర్హులైన చేనేత కుటుంబానికి నేరుగా రూ.25,000లు చెల్లిస్తుందని చెప్పారు. అలాగే జీఎస్టీ భారం నుంచి చేనేతలను విముక్తం చేయాలని నిర్ణయించి, 5% జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. రా మెటీరియల్ సప్లై స్కీమ్ కింద గత ఆర్థిక సంవత్సరంలో రూ.164 కోట్లు చెల్లించగా, అందులో రూ.25 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించినట్టు వెల్లడించారు. అలాగే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ధర్మవరంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

మిగతా 4లో




## సైబర్ వలలో తోపుడు బండి వ్యాపారి..

- ఇన్సూరెన్స్ పేరుతో టోకరా ఐదు లక్షలు మోసపోయిన రామాంజి
- వన్ టౌన్ పోలీసులు విచారణ.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని పాతూరు లో నివాసముండే రామాంజి తోపుడుబండ్లపై పండ్లు అమ్ముకునే కూలీ, పండ్లు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నాడు. సరిగ్గా సంవత్సరం రోజుల క్రితం, శ్రీరామ్ ఫైనాన్స్ హెచ్డిఎఫ్సి ఫైనాన్స్ ఇన్సూరెన్స్ పాలసీ పేరుతో కాల్స్ రావడంతో, భవిష్యత్తు ప్రణాళిక కోసం డబ్బులు కూడా పెడుతూ వచ్చాడు ఒక సంవత్సరం కాలంలో సుమారుగా 5 లక్షల రూపాయలని పాలసీలకి కట్టాడు. తర్వాత రెన్యూవల్ కోసం మళ్లీ డబ్బులు కావాలని ఫేక్ కాల్స్ ఫోన్ చేయడంతో ఆఫీసుకి వెళ్ళాడు ఆఫీసులో ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జమ కాలేదని ఫేక్ కాల్స్ తో మోసపోయావని హెచ్డిఎఫ్సి శ్రీరామ్ ఫైనాన్స్ వాళ్ళు చెప్పడంతో, నిర్ఘాంత పోయాడు రామాంజి. చేసేదేం లేక సైబర్ పోలీసులకు స్థానికంగా ఉన్న వన్టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వన్ టౌన్ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.








## ఎంఈఓ చాలా స్ట్రిక్ట్ అంట..

# కానీ నో యాక్షన్

ప్రైవేట్ పాఠశాలలలో హాస్టల్స్ నిర్వహిస్తున్నా నో యాక్షన్

బాలికల బాలుర హాస్టల్ లను ఒకే చోట నిర్వహిస్తున్న నో యాక్షన్

హాస్టల్ లలో విద్యార్థులను చూసుకోవడానికి వార్డెన్స్ లేకున్నా నో యాక్షన్

కొన్ని ప్రైవేటు పాఠశాలలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న నో యాక్షన్

కొన్ని పాఠశాలలలో అర్హత గల టీచర్లు లేకున్నా నో యాక్షన్


రోడ్లకు ఆనుకొని పాఠశాలలు నిర్వహిస్తున్న నో యాక్షన్

ఫీజులకు సంబంధించి నోటీసు బోర్డులో ఒకటి వసూలు చేస్తున్నది మరొకటి ఉన్న నో యాక్షన్

**ఆ ఎంఈఓ చాలా స్ట్రిక్ట్ అంట. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం దగ్గర, ఇతర ఏ వ్యక్తుల వద్ద చెయ్యి చాపడంట. కానీ ప్రైవేట్ పాఠశాలలలో ఏం జరిగినా, నిబంధనలు అతిక్రమించి పాఠశాలలు నడుపుతున్న నో యాక్షన్ అంతే. ఇది వినడానికి ఎంతో విడ్డూరంగా ఉంది కదూ. అతను ఎవరి దగ్గర చెయ్యి చాపకుంటే యాక్షన్ తీసుకోవడానికి ఏమి అంటూ అనేకమంది నుంచి అనేక విమర్శలు వస్తున్నాయి. గుంతకల్లులో ఏం జరుగుతుంది అంటే...**

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అధికారులు నోరు మెదపరు..యాజమాన్యం నిబంధనలు పాటించరు : గుంతకల్లులో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం కొందరు నిబంధనలు పాటించినా మరి కొందరు అసలు పాటించడం లేదని చెప్పవచ్చు. కసాపురం రోడ్డులో ఉన్నటువంటి పల్లవి పాఠశాల మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్నది. అలా ఉండడమే తప్పు అనుకుంటే అందులో ఎటువంటి అనుమతులు లేకున్నా బాలికల బాలుర హాస్టల్స్ లను ఒకే చోట నిర్వహిస్తున్నారు. అందులో బాలికలు బాలురు

02

## ప్రతి ఒక్క ఖాతాదారుడు బీమాను( ఇన్సూరెన్స్ ) కలిగి ఉండాలి

### పలు గ్రామాలలో పర్యటించి ఖాతాదారులకు అవగాహన కల్పించిన మురడి యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు



డి. హిరేహాళ్ మేజర్ న్యూస్ : బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్క ఖాతాదారుడు ప్రమాద బీమాను ( ఇన్సూరెన్స్ ) ను కలిగి ఉండాలని మురడి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు అన్నారు.. గురువారం మండలంలోని దొడ గట్ట, పాతహడగాలి, కల్యం గ్రామాలలో బ్యాంకు ప్రతినిధులు లాలూ ప్రసాద్, మేనేజర్ శ్రీనివాసులు, ఆయా గ్రామాలలో పర్యటించి ఖాతాదా రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ బీసీలు, ఆర్డిటి ఉపాధ్యాయుడు రంగనాథ్, మురిడి హనుమంతు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జిహ్వేశ్వర స్వామి జయంతి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్వకులసాలి సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వారి సమాజ మూలపురుషులు భగవాన్ శ్రీ జిహ్వేశ్వర స్వామి జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్దనున్న శ్రీహటకేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి నామకరణ మహోత్సవం చేశారు. అనంతరం స్వామి వారి చిత్ర పటాన్ని ,ఉత్సవ మూర్తిని వెండి రథం పై ఉంచి, పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్ మీడియట్ మరియు డిగ్రీ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వకుల సాలి సమాజ అధ్యక్షులు సఫారే వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి కాంబ్లీ లక్ష్మీనారాయణ, విద్యావర్ధక సంఘం అధ్యక్షులు కె.ఆనందరావు, శ్రీరాజరాజేశ్వరి మహిళా మండలి అధ్యక్షులు కె.విమల, ప్రధాన కార్యదర్శి హెబ్లే సరస్వతి తో పాటు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి

### వైద్యాధికారి డాక్టర్ తేజస్వి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడమే కాకుండా, రోగ నిరోధక శక్తిని పెంచుతాయని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూళ్యపాలెం గ్రామంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ తేజశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలు, గర్భవతుల్లో అవగాహన కల్పించడం వారోత్సవాల ఉద్దేశ్యమని గుర్తు చేశారు. శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. తల్లిపాల వలన తల్లితోపాటు శిశువుకు ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఏఎన్ఎం భ్రమరాంబ, ఎం ఎల్ హెచ్ పి అనురాధ, హెల్త్ అసిస్టెంట్ బసినేని నాగరాజు, ఏఎన్ఎం జయమ్మ, భాషా కార్యకర్తలు నీలావతి, నాగరత్నమ్మ, అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి, సువర్ణ, సరోజ, గర్భవతులు, బాలింతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాల మేధావి విద్యార్థులకు ఆర్‌వైడిటి శిక్షణ

**జెండర్ సెన్సిటైజేషన్, లైఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ మీద బాల మేధావి విద్యార్థులకు శిక్షణ**

డి. హిరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అనంతపురం నుంచి విచ్చేసిన ఆర్. వై.డి. టి సంస్థ నుండి విచ్చేసిన ప్రత్యేక శిక్షణ నిపుణులు నరసింహులు గారు మరియు ధనలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులకు వర్క్ షాప్ రూపంలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ లైఫ్ స్కిల్ డెవలప్మెంట్, జెండర్ సెన్సిటైజేషన్ మరియు కెరీర్ గైడెన్స్ మీద ప్రత్యేక శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహులు గారు జెండర్ సెన్సిటైజేషన్ మీద అవగాహన కల్పిస్తూ జీవితంలో సమాజంలో మరియు కుటుంబంలో వచ్చే సవాళ్లను ఏ విధంగా ఎదుర్కోవాలి వాటి పరిష్కార మార్గాలు ఏ విధంగా ఆలోచించాలి అని అని కులం కుశంగా వివరించడం జరిగింది. అదేవిధంగా తల్లిదండ్రులను ఏ విధంగా చూసుకోవాలి. లింగ వివక్ష లేకుండా సమసమాజ నిర్మాణం వైపు ప్రతి విద్యార్థి నడవాలంటే మన మానసిక ఆలోచన ఏ విధంగా ఉండాలనే దానిపై విద్యార్థులకు అవగాహన




కల్పించడం జరిగింది. మరొక శి శిక్షణ నిపుణురాలు అయిన ధనలక్ష్మి గారు మాట్లాడుతూ జీవితంలో గమ్యం ఏ విధంగా ఉండాలి గమ్యాన్ని చేరుకోవాలం టే మన ఆచరణ ప్రణాళిక ఏ విధంగా ఉంటే మన గమ్యాన్ని మనము సులువుగా చేరుకోగలము అనే దానిపై మరియు బలాలు, బలహీనతలు మీద మనం సంపూర్ణ పట్టు సాధించాలంటే మన ఆలోచన విధానం ఏ విధంగా ఉండాలనే దానిపైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంతటి మంచి శిక్షణా కార్యక్రమాన్ని అందించిన ఆర్ వై డి టి సంస్థకు కరస్పాండెంట్ ఎం. వన్నూరు స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఈఓ చాలా స్ట్రిక్ట్ అంట..

# కానీ నో యాక్షన్

▸ మొదటి పేజీ తరువాయి

మొత్తం కలిపి 68మంది ఉన్నారు. ఈ పాఠశాలపై ఇంతవరకు నో యాక్షన్. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ నుండి పద్మావతి నర్సింగ్ హోమ్ కు పోయే దారిలో సైంటిఫిటర్ పాఠశాల ఉంది. అందులో విద్యార్థుల నుంచి ఫీజులు తక్కువగా వసూలు చేస్తున్నట్లు వాటికి సంబంధించిన ఫీజులు పట్టికను నోటీసు బోర్డులో ఉంచారు. కానీ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దానికి మూడింతలు రెట్టింపులో వసూలు చేస్తున్నారు. అలా ఎందుకు పెట్టారంటే ఎవరైనా అధికారులు వస్తే మేము తక్కువగా ఫీజులు వసూలు చేస్తున్నాం అని అది చూపించడానికి. అంతేకాకుండా ఆ పాఠశాలకు సంబంధించిన భవనాన్ని పక్కనే నూతనంగా నిర్మిస్తున్నారు. అక్కడ బోరు వేయడంతో దానికి విద్యుత్

### నిబంధనలు పాటించని వారికి నోటీసులు అందజేస్తాం

మస్తాన్ రావు, ఎంఈఓ గుంతకల్లు

కొన్ని పాఠశాలలలో అనుమతులు కొన్ని తరగతులకు మాత్రమే ఉన్న అనుమతులు లేకున్నా ఇతర తరగతులు కూడా నిర్వహిస్తున్నారు వారికి నోటీసులు అందజేస్తాం. పాఠశాలల యాజమాన్యం ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని చెబుతూనే ఉన్నాం. కొందరు వింటున్నారు మరికొందరు వినడం లేదు అలాంటి వారిపై చర్యలు తప్పవు.



కనెక్షన్ కోసం విద్యుత్ తీగలను కిందనే ఉంచారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత. ఒకపక్క నిర్మాణాలు మరోపక్క తరగతులు నిర్వహిస్తున్న నో యాక్షన్. అదేవిధంగా ధర్మవరం రైల్వే గేట్ రోడ్ కు దగ్గరలో వైట్ రోజ్ పాఠశాల ఉంది. అది కూడా నిత్యం రద్దీగా ఉన్నటువంటి రోడ్డుకు ఆనుకొని ఉన్నది. ఆ పాఠశాలకు సంబంధించి ఆడుకోవడానికి ఆట స్థలము లేదు. విద్యార్థులు లోపలికి పోవడానికి రావడానికి ఒకే దారి ఉన్నది. ఏదైనా ప్రమాదం జరిగితే విద్యార్థులు ఏ విధంగా బయటకు వస్తారు. అంతేకాకుండా ఆ పాఠశాలకు కేవలం ఎనిమిది వరకు మాత్రమే అనుమతి ఉన్నది కానీ అందులో 9, 10వ తరగతులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పాఠశాల పై కూడా నో యాక్షన్.

## తనిఖీతో బయటపడ్డ అంగన్‌వాడి డొల్లతనం

### హాజరు జాబితాలో 21పిల్లలు... ఉండేది 8 మందిపిల్లలే

### 12వ సెంటర్లో బయటపడ్డ డొల్లతనం



కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వము చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించి చిన్న వయసు లోనే విద్యాబుద్ధులు అందేలా చూడాలని ప్రభుత్వము లక్షల కోట్లు ఖర్చుపెట్టి అంగనవాడి సెంటర్లు నిర్వహిస్తుంది. కానీ కొంతమంది అంగనవాడి సిబ్బంది ధనార్జనే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ పిల్లలకు అందించే గ్రూప్లో పౌష్టికాహారాన్ని కాజేస్తున్నారు. అంగనవాడి సెంటర్లను పర్యవేక్షణ అధికారులు కొందరు అంగనవాడి కార్యకర్తలు ఇష్టానుసారంగా సెంటర్లు నిర్వహిస్తున్నారు. గురువారం సిడిపిఓ నాగమణి 9, 12, 14 సెంటర్లలో ఆకస్మిక తనికి నిర్వహించగా 12వ సెంటర్లలో రిజిస్టర్లు తనిఖీ చేయగా రిజిస్టర్లో 21మంది పిల్లలు హాజరైనట్లు ఉండడం గమనించిన సిడిపిఓ పిల్లలు ఎంతమంది ఉన్నారని చూడగా కేవలం 8మంది మాత్రమే హాజరయ్యారు అని సిడిపిఓ తెలిపారు. పలు సెంటర్లలో ఇలాగే జరుగుతుందని తెలియడంతో సెంటర్లను తనిఖీ చేయడానికి వెళ్ళామన్నారు. 12వ సెంటర్లో డొల్లతనాన్ని పై అధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. గత నెలలో కూడా చాలా సెంటర్లో పని వేళలో సెంటర్లకు తాళాలు వేసి వెళ్లిన కార్యకర్తలకు సిడిపిఓ మెమో కూడా జారీ చేశారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిడిపిఓ హెచ్చరించారు.

### తగ్గుపర్తి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఏఎన్ఎం లిఖిత, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, అంగన్వాడి కార్యకర్త, ఆశా వర్కర్ల పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్, ఏఎన్ఎం మాట్లాడుతూ తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.

## పలు అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని దిద్దికొట్టాల, పోర్టర్ లైన్ 1అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ జె పద్మావతి మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యత గురించి ముర్రుపాలు ఉపయోగం గురించి తెలియజేశారు ఈ సమావేశంలో ఏఎన్ఎంలు పరిమళ, శ్రీలత, ఎం ఎస్ కె శిల్ప, అంగన్వాడీ కార్యకర్తలు పెద్దక్క, సరళ, చిట్టి కుమారి, చంద్రకళ, సుంకలమ్మ, హెల్పర్స్ అనురాధ, సుహాసిని, గర్భిణులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు.

## గర్భిణి షమీంబాను ఆత్మహత్యకు కారకుడైన వీఆర్ఓను వెంటనే అరెస్టు చేయాలి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుత్తి పట్టణంలో గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మెయిన్ గేట్ దగ్గర ధర్నాను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణానికి చెందిన షేక్ షమీంబానును గుంతకల్లు ప్రభుత్వ తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వో గా పని చేస్తున్న మహమ్మద్ వలి ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకొని ఫేక్ సర్టిఫికెట్లను సృష్టించి ఏడు నెలల గర్భవతిని చేసి తర్వాత సంసారం చేయకుండా మానసికంగా, శారీరకంగా హింసించుచు, నాకు సంబంధం లేదని హెచ్చరిస్తూ భయపెట్టినందుకు ఆమె తీవ్రంగా ఆందోళన చెందడంతో బుధవారం విష గుళికలను సేవించడంతో ఆమెను వారి కుటుంబ సభ్యులు అంబులెన్స్ లో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళుతుంటే మార్గమధ్యంలో గుత్తి దగ్గరలో ఆమెకు పల్స్ పడిపోవడంతో గుత్తి ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లి డాక్టర్లతో చెకప్ చేయిస్తే మరణించిందని తెలపడం జరిగినది. పై విషయాల మీద ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామ్ దాస్, రఘు సురేంద్ర, నారాయణ, రామకృష్ణ, విశ్వనాథ్, భాష తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు ఉత్తమ సంరక్షణ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడంతో పాటు 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించడం వల్ల బిడ్డకు అత్యుత్తమ సంరక్షణ కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని టి. వీరాపురం గ్రామం 3వ ఆంగన్ వాడీ కేంద్రంలో గురువారం తల్లులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో అనేక పోషకాలతో పాటు విటమిన్లు ఉంటాయని తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి పాలు ఇవ్వకపోవడంతో బిడ్డ బలహీనంగా ఉండడంతో పాటు ఎదుగుదల కూడా అనుకున్నంత ఉండదన్నారు. కావున ప్రతి తల్లి తన బిడ్డకు తప్పని సరిగా 6 నెలల వరకు పాలు ఇవ్వాలని, అనంతరం 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు బలవర్ధకమైన ద్రవపదార్థాలు ఎక్కువగా ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా 6 మంది గర్భవతులకు సామూహిక శీమంతం



చేశారు. ఈ కార్యక్రమంలో ఆవులదట్ల పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్లు రామాంజినేయులు, సుజాత, ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, జీఎంఎస్కే శాంతి, అంగన్ వాడీ కార్యకర్తలు హేమలత, రాధ, సరస్వతి, వనజ, హనుమక్క ఆయాలు కొల్లక్క ఈశ్వరమ్మ, రత్నమ్మ, ఆశా వర్కర్లు, బాలింతలు, గర్భవతులు, మహిళలు పాల్గొన్నారు.





## వైభవంగా అవధూత సంజప్ప తాత రథోత్సవం

### పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం... భక్తులకు అన్నదాన వితరణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోపిడి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అవధూత యోగి సంజప్ప తాత రథోత్సవం భక్తులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సంవత్సరం శ్రావణ శుద్ధ త్రయోదశి గురువారం ఉదయం ఐదు గంటలకు అర్చకులు అవధూత మూలమూర్తికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహావాచనము, పంచగవ్యప్రాసన, రిత్విగ్వ రుణము, నవగ్రహ పూజ, కళాశ స్థాపన, అవధూత సంజప్ప తాతకు పంచామృత అభిషేకాలు, శాంతి హెూమం, అనంతరం ఉదయం 10.31 ని. మి లకు కుష్మాండబలి, పూర్ణహుతి, తదుపరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అవధూత సంజప్ప తాత ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి మహారథంపై కొలువు దీర్చి, మడుగు రథోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. తదుపరి మంత్రపుష్పం, మహా మంగళ హారతి, భక్తులకు తీర్థ ప్రసాదల వితరణ కావించారు. తదనంతరం సాయంత్రం 5 గంటలకు బలిహరణం సమర్పించి, నిర్దేశిత సమయానికి వందలాది భక్తజన సందోహం నడుమ అవధూత సంజప్ప తాత మహా రథాన్ని లాగారు. ఆలయము నుంచి పురవీధుల వెంబడి ప్రధాన రహదారి వరకు రథాన్ని లాగే తిరిగి యధాస్థానానికి చేర్చారు. భక్తులు రథం పైకి అరటి పళ్ళు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని యావన్మంది భక్తులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన సేవ నిర్వహించారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని రాత్రి ఆలయ ప్రాంగణం రంగురంగుల విద్యుత్ దీపాలతో నూతన శోభను సంతరించుకుంది. కీర్తిశేషులు టి జి ఆదినారాయణ భార్య జయలక్ష్మి జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు రథోత్సవ నిర్వహణకు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు నెట్టెం ధనుంజయ, ఎర్రి స్వామి, రాజ్ కుమార్, మధుమంచి వెంకటేశులు, జంగడి గోవిందు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## నేడు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక క్లాక్ టవర్ నుండి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. నగరంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు పీడీ, పి ఈ టి లు పెద్ద సంఖ్యలో హాజరై తిరంగా ర్యాలీని జయప్రదం చేయాలని డిఇఓ కోరారు.

## తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** మీ బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని అందించేందుకు తల్లిపాలే బిడ్డకు రక్ష అని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. గురువారం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పిడి ప్రమీల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను తెలియపరుస్తూ పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి తల్లిపాలు ప్రాముఖ్యతను నినాదాలతో తెలియపరుస్తూ, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఒకే జీవనాధారమని తల్లి పాలకు మరే ఇతర పాలు సరి రావు అన్నారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ తల్లి పాలకు ఎటువంటి ప్రత్యామ్నాయం లేదని, అన్నారు. నవజాత శిశువు యొక్క మొదటి ఆహారమైన తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి మరియు సంపూర్ణ పోషణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం తో పాటు ఐసిడిఎస్, సిడిపిఓ, వైద్య ఆరోగ్యశాఖ, మెప్మా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆప్యాయ పలకరింపు

### మాజీ కార్పొరేటర్ నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ ఇంటికి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**అనంతపురం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మహిళా నగర్ నగర అధ్యక్షరాలు విజయశ్రీ ఇంటికి గురువారం అనంతపురం పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు హాజరై పలకరింపు. విజయ శ్రీ రెడ్డి దంపతులు ఆయ న ఆహ్వానాన్ని సాధరంగా స్వాగతించి శాలవా కప్పి పుష్ప గుచ్చేము తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విజయశ్రీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బూత్ కన్వీనర్ రామాంజనేయులు, ఎల్బీనగర్ సీన మెడికల్ బాబా, సురేష్, మహబూబ్ బాషా, సంజీవ్ కుమార్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నేడే మంజునాథ స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమంలో శుక్రవారం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున గ్రామ మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని, పూజలో పాల్గొన్న మహిళలకు దేవాలయ కమిటీ సభ్యులు రవికే, గాజులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే రాత్రికి అన్నదాన కార్యక్రమం ఉంటుందని, కావున వరలక్ష్మీ వ్రత పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలిపారు.

## టెంకాయల విక్రయ వేలం రూ.28 లక్షల80వేలకు ఖరారు

### కొబ్బరి చిప్పల సేకరణ రూ.6లక్షల85వేలు

### తలనీలాల సేకరణ, కలగలుపు బియ్యం బేడల వేలం వాయిదా



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలయానికి ఆదాయాన్ని సమకూర్చే వనరులకు అశ్వర్థ పప్పూరు దేవాలయ కార్యనిర్వాహణాధికారి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. గురువారం బహిరంగ వేలానికి సంబంధించి వివరాలను ఆలయ ఈవో విలేకరులకు వెల్లడించారు. తలనీలాలు పోగు చేసుకునే హక్కు కు 4మంది టెండర్ దారులు ఒక్కొక్కరు రూ లక్ష ధారావత్ చెల్లించి వేలంలో పాల్గొనగా రూ.11లక్షల దగ్గర వేలంపాట ఆగిపోయినట్లు తెలిపారు. టెంకాయలు అమ్ముకునే 8 మంది ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనగా రూ.24లక్షల80వేలకు ప్రొద్దుటూరు కు చెందిన టి. ప్రసాద్ పాట దక్కించుకున్న ట్లు తెలిపారు. కొబ్బరి చిప్పలు సేకరణకు 4మంది వేలంలో పాల్గొనగా చిన్న ముష్టూర్ కు చెందిన చిన్నమల్లి రూ.6లక్షల85వేలకు వేలాన్ని సొంతం చేసుకున్నట్లు వెల్లడించారు. పోగుచేసిన సుమారు 20కేజీల తలనీలాల వేలంలో 5మంది పాల్గొనగా పామిడి కి చెందిన ఓబులేసు రూ.91వేలకు వేలం దక్కించుకున్నట్లు చెప్పారు. పాత్ర సామాన్లు బాడుగకు ఇచ్చుకునే హక్కు, కలగలుపు బియ్యం బేడలు అమ్ముకునే హక్కుకు 4మంది టెండర్ లో పాల్గొన్నారని, పాత్ర సామాన్లు రూ 2 లక్షల 30 వేలు, కలగలుపు బియ్యం బేడలు ఒక కిలో రూ.18లు దగ్గర ఆగిపోవడంతో సరైన పాట రానందున వేలాలను నిలిపి వాయిదా వేసినట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనాపురం మాజీ సర్పంచ్ పి. వెంకటేశులు, షేక్షాన్నిపల్లి నరేష్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కావాలి

### ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చేనేతలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావాలని, మనమంతా సమన్వయంతో, సంఘటితంగా పోరాడితేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం అభివృద్ధికి తమ వంతు తోపాటు అందిస్తాయని దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటికం మల్లేష్, ఉపాధ్యక్షులు రెడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శి డోనోపర్తి ప్రతాప్, సహాయ కార్యదర్శి నిమ్మల ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని రామలింగ చౌడేశ్వరి దేవాంగ



కళ్యాణమండప ంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దేవాంగ కుల ప్రముఖులు, చేనేత కళాకారులను శాలువులతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. 35మంది చేనేత కళాకారులను ఎంపిక చేసి సంక్షేమ సంఘం తరపున ఒక్కొక్కరికి రూ 1000 చొప్పున నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన మూడు కీలకమైన హామీలు ఉచిత విద్యుత్తు, జీఎస్టీ అమలు, తిఫ్ట్ ఫండ్ పథకాన్ని అమలులోకి తీసుకొస్తున్నట్లు గుర్తు చేశారు. దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు చేనేతల తరపున కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు కొమ్మసాన్ని బాలచంద్ర, మిడతల విశ్వనాథ్, రెడ్డి ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు చెంగల మహేష్, చెంగల భోజరాజు, కమిటీ సభ్యులు ఆర్.సి ప్రసాద్, చెంగల చలపతి, ముక్తం రాము, రెడ్డి ఏకాంబరి, ఎం ధనుంజయ్, కొత్త జయ నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## 107 మంది పోలీసు పిల్లలకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన జిల్లా ఎస్పీ.జగదీష్.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాకు చెందిన పోలీసు పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా, ఉత్తర్వులు మేరకు 2024-25 సం., ప్రతిభా పురస్కారాలు (మెరిట్ స్కాలర్ షిప్పులను)అందజేశారు. పదవ తరగతి, ఇంటర్ , ఎంటెక్, ఎంబిఎ లలో మంచి మార్కులు సాధించిన 107 మంది పోలీసు పిల్లలకు మొత్తం రూ. 6,23,500/- ల విలువ చేసే చెక్కులను జిల్లా పోలీసు సంక్షేమ నిధి నుండీ ప్రోత్సహకాల, ప్రశంసా పత్రాలు ఎస్పీ అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,. పోలీసు పిల్లల ప్రతిభను గుర్తించడంతో పాటు పోలీసు కుటుంబాలను గౌరవించాలనే మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేస్తున్నాం, అని పోలీసు పిల్లలు 2024-25 సం.లో చక్కగా చదివి మంచి మార్కులు సాధించి ప్రతిభా పురస్కారాలు అందుకోవడం ప్రశంసనీయం, అని అభినందించారు. ముమ్ముందు కూడా చదువుల్లో రెట్టింపు కృషి చేయాలి అని, లక్ష్యం చేరే వరకు అలసత్వం వద్దు అని పట్టుదల, కృషి ముఖ్యం అని సమాజంలో మంచి పౌరులుగా తయారు కావాలన్నారు. ఇతర పిల్లలకు స్ఫూర్తినిచ్చే విధంగా చదువులో రాణించడమే కాకుండా నిజజీవితంలో కూడా ఆదర్శంగా నిలవాలి అని పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో తల్లిదండ్రులు నిరంతరం కష్టిస్తున్నారు అదేవిధంగా పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి అభివృద్ధికి బాటలు వేసుకోవాలనీ , హితవు పలికారు.సమాజంలో ఇతర పిల్లలకు ఏమాత్రం తీసిపోని విధంగా పోలీసు పిల్లలు ఎదగాలనీ, నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని పెంపొందించుని ఇష్టంతోనే ఏ రంగంలోనైనా రాణించాలనీ, ఏరంగంలో రాణించాలన్నా చదువులు ముఖ్యం,అన్నారు. తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పిల్లల పట్ల బాధ్యతతో ఉండటంతో పాటు త్యాగాలు కూడా చేస్తున్నారు. ఎంత ఉన్నత హోదాలు, స్థాయిలకు వెళ్లినా... ఖండాలు దాటినా తల్లిదండ్రులను మరవకండి. శేష జీవితంలో తల్లిదండ్రులను బాగా చూసుకోండి అన్ని స్పష్టం చేశారు.

## "దేశం కోసం మనలో ఒక్కడు" లఘు చిత్రం ప్రీమియర్ షో ప్రదర్శన



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యుద్ధ వీరుడు ఆర్మీ జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలపై గోపి వర్మ దర్శకత్వంలో నిర్మించిన "దేశం కోసం మనలో ఒక్కడు" (ఈ లఘు చిత్రం 15/08/2025 న విడుదల) షార్ట్ ఫిలిం ప్రీమియర్ షోను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో లయన్ కంబాల తిమ్మారెడ్డి (దుర్గం చారిటబుల్ ట్రస్టు) సహకారంతో డిగ్రీ కళాశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న అనేక ఆందోళనలను, యువత దురుక్కుంటున్న సమస్యలను అందరికీ అర్థమయ్యేలా తన లఘు చిత్రం ద్వారా చూపించారు. డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఏ విధంగా అధిగమించాలి. ఆత్మహత్యల నుంచి ఏ విధంగా దూరంగా ఉండాలనే విషయాన్ని కళ్ళ కట్టినట్లు డైరెక్టర్ చూపించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వక్తలు డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ద్వారా జరుగుతున్న సామాజిక అవగాహన కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్విజిఎం డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేషయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ యువరాజు, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ కె శ్రీధర్, వసంత కుమార్, నిజవల్లి బాబు, దివ్యంగ సంఘాల నాయకులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.





## నూతన బైపాస్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

● ప్రజలు సహృదయంతో మెలిగి, బైపాస్ రోడ్డుపై సద్వినియోగం చేసుకోవాలి ● చేనేతలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని కౌలేపల్లి వద్ద జాతీయ రహదారి వద్దనుండి హిందూపురం రోడ్డు వరకు ఏర్పాటు చేసిన బైపాస్ రోడ్డును గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభిం చారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగానే బుధవారమే ఈ బైపాస్ రోడ్డును సైతం ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కదిరి పట్టణంలోకి పెద్ద పెద్ద వాహనాలు, ఆర్టీసీ బస్సులు , ఆటో ఇతర వాహనాలు దారి మళ్లింపు చేపట్టి, ఈ బైపాస్ ద్వారా హిందూపురం రోడ్డు నుండి జాతీయ రహదారిపై పట్టణం లోకి ప్రవేశిస్తాయని, అలాగే బెంగళూరు నుంచి పులివెందుల కి వెళ్లే వాహనాలు సైతం బైపాస్ ను వినియోగిం చుకొని వెళ్తాయన్నా రు. ఇటీవలనే పోలీసు లు మునిసిపల్ సిబ్బంది ప్రయోగా త్మకంగా వాహనాల దారి మళ్లింపు చేపట్టారని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి వస్తే బాగుంటుందని తనకు మెసేజ్ లు వచ్చాయ న్నారు. పట్టణంలో రైల్వే స్టేషన్ ఉందని ఆటో వాహనాల ద్వారానే ప్రయాణికు లకు రైల్వే స్టేషన్ కి వెళ్తున్నారని, అలాగే పట్టణ వాసులు, ప్రయాణికులకు బస్టాండ్ ఉందని సద్వినియోగం చేసు కోవాలని సూచిం చారు. ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపడం అలవాటు చేసుకున్నారని, ఇక బస్టాండ్ సద్వి నియో గం చేసుకోవాలని, ప్రజలు సహృదయం తో అర్థం చేసుకోవా లని ఎమ్మెల్యే సూచించారు. కదిరి పట్టణంలో నిరంతర ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందని ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్న ఉద్దేశమే తప్ప పట్టణ ప్రజలకు, ప్రయాణికు లకు ఇబ్బందులు పెట్టాలన్న ఆలోచన లేదని ఎమ్మెల్యే తెలియజేశారు. మనం మన బాధ్యత, సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరూ అల వాటు చేసుకోవాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకపోతే పర్యావరణ సమస్య రాదని, వ్యాపారస్తుల కు ఇబ్బందులు ఉండ వని, ప్రమాదాలు నివారించవచ్చని తెలియజేశారు. అలాగే అవసరమైతే శ్రీ శక్తి పథకం ద్వారా మహిళల కోసం ఉచితంగా పట్టణంలో రెండు, మూడు బస్సు లు నడిపే ఏర్పాటు సైతం ఆలోచిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. మంచి ఆలోచన తో సాగుతున్నామని పట్టణ వాసులకు మెరుగైన సదుపా యాలు, జీవన ప్రమాణాల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజలు, ప్రయాణికులు అర్థం చేసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే ఆ సమస్య ను పరిష్కరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేగా తనకుందని, ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియ జేశారు. ముందుగా నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న చేనేతలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాం క్షలు ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేతలకు 200 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు చేనేత వస్త్రాల కు జీఎస్టీ మినహాయిం పు కూడా ఇవ్వడం మంచి చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, బిజెపి యువ మోర్చా అధ్యక్షులు వంశీకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్య దర్శి పవన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కేఎస్ బహావుద్దీన్, బాబయ్య ,రాజశేఖర్ ఆచారి, ఫయాజ్, ఆల్ఫా ముస్తఫా , మురళి, మహబూబ్ బాషా, ఖాసిం బార్ బషీర్ అహ్మద్, మోపు రి చంద్రశేఖర్, రాజశేఖర్ బాబు, ఓం ప్రకాష్, రమణ, హిదాయత్, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.








## చేనేత రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో మార్కెట్ యార్డులో 10 ఎకరాల స్థలాన్ని గుర్తించి, త్వరలో భూమిపూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. ధర్మవరం పట్టణంలో నీటి సమస్యలు, అధిక లోడ్ సమస్యలపై చర్యలు తీసుకుంటూ, విద్యుత్ శాఖతో సంప్రదించి ప్రత్యేకంగా డిపిఆర్ సిద్ధం చేశారని.. రూ110 కోట్ల వ్యయంతో కొత్త విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి పొందే దిశగా కృషి జరుగుతోందన్నారు. ఇది పూర్తయితే ధర్మవరంలో మగ్గాలకు ఎటువంటి విద్యుత్ లోపం ఉండదన్నారు.వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద ధర్మవరం చేనేతకు లభించిన కేంద్ర ప్రభుత్వం అవార్డు మన జిల్లాకు గర్వకారణమన్నారు.

**జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ..** చేనేత కేవలం జీవనోపాధి కాదు, భారత సంస్కృతిని ప్రతిభింభించే ప్రతీక లాంటి వృత్తి అని పేర్కొన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తు దేశంలోని మొత్తం వస్త్ర ఉత్పత్తిలో 19% భాగస్వామ్యం కలిగియున్నది.ప్రపంచం అన్ని రంగాల్లో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్" పథకం కింద శ్రీ సత్యసాయి జిల్లా తరఫున ధర్మవరం చేనేతకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. ఇది జిల్లాలోని ప్రతి చేనేత కార్మికునికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు.

పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న చేనేత రంగంలో పోటీని తట్టుకోవాలంటే పవర్ లూమ్స్ కు దీటుగా చిప్ జాకార్డును తీసుకురావడం వల్ల సాధ్యమవుతుంది అన్నారు .

అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం కింద త్వరలో రూ.25 వేలు సాయం అందనుంది. ఇది ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం. మగ్గం ఉన్న ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం తీసుకుంది. విద్యుత్ శాఖ అధికారులు నెల రోజులలోపు ఖచ్చితంగా బిల్లులు పంపేలా చూడాలి, ఆలస్యం అయితే బిల్లుల్లో తప్పులు వచ్చి చేనేతలకు నష్టం వాటిల్లుతుంది. అని పేర్కొన్నారు. ప్రస్తుతం 10 వేల మంది అర్హులుగా గుర్తించారు. అయినా సరే ఎవరైనా అర్హులైందీగా వదిలిపెట్టబడ్డారేమో అన్నది కూడా సమీక్షించాలని కోరుతున్నాం. చేనేత కుటుంబాల సమస్యలు వినేందుకు మా బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే కృషిలో ఉంది అన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ .24000 ఇచ్చి మిగిలిన పథకాలన్నీ మభ్యపెట్టిందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఏ పథకాలు ప్రవేశపెట్టిందో ఆ పథకాల న్నీ పునరుద్ధరిస్తామన్నారు.

**జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..** చేనేత కార్మికులకు కష్టం నేర్పించాల్సిన పని లేదు.. కానీ వారి కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలి. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వం చేనేత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తోందన్నారు. చిప్ జాకార్డ్లు ఏర్పాటు చేసేలా కృషి చేస్తే మరమగ్గాలకు ధీటుగా చీరలు తయారీ సాధ్యం అవుతుంది. ఈ యంత్రాలను అందుబాటులోకి తేవడమై మంత్రి సత్యకుమార్ ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు. ఇక కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ మిత్రపక్షాల పాలనలో నేత కార్మికులకు మంచి రోజులు వచ్చాయని ఇద్దరు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉత్తమ చేనేత కార్మికులైన కాంతమ్మ, ఆంజనేయులు, ఈశ్వరయ్య, రామకృష్ణ తదితరులను ఘనంగా వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళి కృష్ణ, జాయింట్ డైరెక్టర్ కన్న బాబు, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జయ శ్రీ, ఎన్డీఏ కూటమి నాయకులు పరిశే సుధాకర్, కమతం కాటమయ్య, జింక చంద్ర, జింక రామాంజనేయులు, సంద రాఘవ, ఓబులేసు, పోతుకుంట రాజు, చేనేత ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

### చేనేత డిజైనర్ కు అభినందనలు...

ప్రముఖ చేనేత డిజైనర్ జుజూరు నాగరాజు ను మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ టిఎస్ చేతన్, పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి, చేనేత ప్రముఖులు సందా రాఘవ లు అభినందించారు. చేనేత డిజైనింగ్ లో అపార ప్రతిభను కనబరిచిన నాగరాజుకు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర మంత్రి చేత అవార్డు పొందడం ధర్మవరం కే కాదు జిల్లాకే గర్వకారణమని వారు కితాబిచ్చారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ఏర్పాటు



కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పంపి ణీ చేసే ఉపకరణాల ఎంపిక కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ను గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజ్, సహిత విద్యా సమన్వ యకర్త, ఆలస్కో ఆనంద్ బాబు, మండల విద్యాశాఖ అధికారులు సోమ శేఖర్ నాయుడు, జయచంద్ర విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ కోసం నిర్వహిస్తున్న టువంటి ఇలాంటి శిబిరాలను సద్వి నియోగం చేసుకోవా లని తల్లిదండ్రులకు కోరారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజు మాట్లాడుతూ ప్రభు త్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కల్పిస్తున్నటు వంటి రకరకాలైన టువంటి పథకాలను సద్వియోగం చేసుకోవాలని సమగ్రంగా వివరించారు. ఇందులో భాగంగా సదరం సర్టిఫికెట్ను ఏ విధంగా పొందాలి, యు డి ఐ డి కార్డుకు ఏ విధంగా అప్లై చేసుకోవాలి, ఉపకరణాలను పొందడానికి ఏ ఏ అర్హతలు ఉండాలో తెలియ జేశారు. ఈ కార్యక్ర మానికి ఏ.ఎల్.ఐ.ఎం.సి.ఓ సంస్థ నుండి ఇద్దరు డాక్టర్లు గోరంట్ల, కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం, నల్లమాడ, సోమందేపల్లి మండలాల నుండి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారి తల్లిదం డ్రులు, ఫిజియోథెరపిస్టులు, ఐఈఆర్టీలు హాజర య్యారు. అలాగే మొత్తం 150 మంది పిల్లలు లబ్ధి పొందటానికి అర్హులని తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల పరీక్షా ఫలితాలు విడుదల..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో యూజీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ప్రిన్సిపాల్ పద్మ శ్రీ విడుదల చేశారు. గురువారం ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జి.వి. రమణ, పరీక్ష విభాగ పర్యవేక్షణాధికారి శ్రీ రాములు నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, పరీక్షల విభాగపతి తిరుమలేష్, వివిధ విభాగాధిపతులు పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. రెండవ సెమిస్టర్ లో 65.27 శాతం విద్యార్థులు , నాల్గవ సెమిస్టర్ లో 74.39 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమం లో ఉప పరీక్షా విభాగాధిపతులు చంద్ర శేఖర్, జి.ఎల్. ఎన్. ప్రసాద్, అధ్యాపకులు కేశాలు, సుగప్ప, బాలాజీ నాయక్, ఈశ్వర్ రెడ్డి ,శ్రీ రాములు నాయక్, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఉచిత బియ్యం అందిస్తున్న ఘనత బిజెపిదే : బొమ్మన ఓబిరెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : భారతదేశం వ్యాప్తంగా ప్రతి రేషన్ కార్డు కుటుంబానికి, ప్రతి పేదవారికి కూడా ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత బిజేపి పార్టీ మరియు ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమైందని బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి తెలియజేశారు. మండలంలోని పెరవలి గ్రామంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు.దేశ వ్యాప్తంగా రేషన్ కార్డు దారులందరికి ఉచిత బియ్యం అందిస్తున్నారని తెలియజేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలియజేశారు.మోడీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబులేష్ యాదవ్, మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,గుజ్జల యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మారమ్మ దేవి ఆలయ అర్చకుడి మృతి తీరని లోటు: మాజీ ఎమ్మెల్సీ గుండుమల



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వలస గ్రామంలో వలస మారమ్మ దేవాలయ ప్రధాన అర్చకులు హనుమంతప్ప మృతి చెందారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విషయం తెలుసుకొని హనుమంతప్ప మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు ఎన్ గణేష్, మండల్ కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, సర్పంచ్ హితేంద్ర నాగవేణి పంచాయతీ కన్వీనర్ బివిస్ నాగరాజ్, చెరువు కట్ట సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, నిరంజన్, భోజప్పా, మాజీ సర్పంచ్ డీలర్ రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మాజీ డీలర్ శివన్న, మంజునాథ్ బూత్ ఇంచార్జ్ కుమార్ స్థానిక నాయకులు డీకే నాగేంద్రప్ప కార్యకర్తలు మృతదేశాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# చిత్రావతి నదీ తీర ప్రాంతంను సుందరంగా తీర్చిదిద్దుతాం..

### - జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, మేజర్ న్యూస్:- శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా చిత్రావతి నది తీర ప్రాంతంను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్రావతి నది తీర ప్రాంతంలో సుందరీకరణ చేపట్టుటకు శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తిలో పలు సుందరీకరణ పనులను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా చిత్రావతి నది తీర ప్రాంతంలో సుందరీ కరణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. చిత్రావతి నదీ తీర ప్రాంతంలో పార్క్, జిమ్, ఫౌంటెన్, పగోడా తదితరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జోయాలుకాస్ ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సుందరీకరణకు 1.20 కోట్లను వితరణ చేయడం అభినందనీయమన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడు తూ శ్రీ సత్యసాయి జయంతి ఉత్సవాల సందర్భంగా జుయాలుకాస్ ఫౌండేషన్ 1.20 కోట్లు వితరణ చేయడం అభినందనీయమన్నారు. చిత్రావతి నది తీర ప్రాంతంలో ఒక అందమైన పార్క్, జిమ్, పగోడాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణాలు రెండు నెలలలో పూర్తి అవుతాయన్నారు. అడగంగానే జుయాలుకాస్ ఫౌండేషన్ వారు వితరణ చేయడం అభినందనీయమని వారికి అభినందనలు తెలిపారు. ఇలా మరిన్ని కార్యక్రమాల్లో జోయాలుకాస్ ఫౌండేషన్ వారు పాల్గొని సహాయ సహకారాలు అందించాలన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని అదేవిధంగా చిత్రావతి నది తీర ప్రాంతంలో సుందరీకరణకు వితరణ చేసిన జుయాలుకాస్ ఫౌండేషన్ కు శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులు అందాలన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించండి

### -వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కమిటీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

### -ఎమ్మెల్యే సునీతను కలిసిన రాచానపల్లి, చియ్యేడు, ముట్టాల నూతన కమిటీల సభ్యులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కమిటీ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాచానపల్లి, చియ్యేడు, ఆత్మకూరు మండల పరిధిలోని ముట్టాల సంఘాలకు సంబంధించి నూతన కమిటీని ఎంపిక చేశారు. రాచానపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడిగా పాముదాయి కలిమిశెట్టి రఘు, సభ్యులుగా చిన్నంపల్లికి చెందిన ఎమ్.శ్రీనివాసులు, కొడిమికి చెందిన బండి నారాయణని ఎంపిక చేశారు. చియ్యేడు అధ్యక్షుడిగా చియ్యేడు బోయ లక్ష్మీనారాయణ, సభ్యులుగా ఆకుతోటపల్లికి చెందిన సాకే శ్రీరాములు, పూలకుంటకు చెందిన సుధాకర్ రెడ్డిలు ఎంపిక య్యారు. ఆత్మకూరు మండలం ముట్టాల పిఎసిఎస్ అధ్యక్షులుగా ముట్టాల బోయ గంగి లింగన్న, సభ్యులుగా సిద్దరాంపురం కురుబ నారాయణప్ప, మదిగుబ్బ బోయ బొమ్మయ్య (ప్రకటించాల్సి ఉంది) ఎంపికయ్యారు. వీరంతా బుధవారం సాయంత్రం అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. రెండు మండలాలకు సంబంధించిన సుమారు వందమందికి పైగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కృతజ్ఞతలు తెలిపారు. తమను అధ్యక్షులుగా, సభ్యులుగా నియమించినందుకు ఎమ్మెల్యే సునీతకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా మీకు మంచి పదవులు వచ్చాయని... దీనిని సద్విని యోగం చేసుకొని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రైతులకు తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు ఇవ్వడం, వ్యవసాయ ఇన్ పుట్ సబ్సిడీ లను అందించడం, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం వంటి సేవలను మెరుగ్గా అందించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కచ్చితంగా తమకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా మని నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు తెలియజేశారు..



## రాచానుపల్లి సహకార సొసైటీ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి సహకార సొసైటీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పాముదాయి రఘును అక్కంపల్లి పంచాయతీలో గురువారం జరిగిన మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమంలో టిడిపి నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పాముదాయి రఘుకు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరి స్తూ.... శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ సహకార సొసైటీ అధ్యక్షుడిగా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. భవిష్యత్తులో రఘు మరి న్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల, అక్కంపల్లి పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## 100 అడుగుల జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు హిందూపురం పురపాలక సంఘం పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా మరియు సెర్ప్, స్వయం సహాయక సంఘాల ఆర్.పి.లు మరియు ఓ.బి.లతో కలిసి హర్ ఘర్ తిరంగా అనే నినాదంతో మహిళా సమాఖ్య ఆర్.పి.లతో 100 అడుగుల జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఛైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్య్ర దినోత్సవం ఆగస్టు 15న ప్రతి ఇంటి పైన జాతీయ పతాకాన్ని ఎగరవేసి, దేశ సమైక్యతను సమగ్రతను చాటుకోవాలని దేశాభిమానాన్ని పెంపొందించుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో టిఎంసి ఎల్ గంగులయ్య, సెర్ప్ ఎపియం. జి రామాంజినేయులు, సిఓలు తౌసిఫ్, నాగేంద్ర, సదా నంద, వరలక్ష్మి గంగరత్న, డిఈఓ ఇబ్రహీం ఖాన్, పట్టణ సమాఖ్య ఓబిలు, అన్ని సమాఖ్యల ఆర్పిలు సెర్ప్ విఓఏలు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరి దేవాలయం వద్ద జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మలకిష్టప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం చేనేత కుటుంబాలకు ప్రతి ఒక్క కార్మికులకి ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా కొనియాడుతూ నేత కార్మికులందరూ ఏకతాటిపై ఉండాలని ప్రతి ఒక్కరు నేతపని ద్వారా తమ కుటుంబాలను పోషిస్తూ ముందుకు సాగుతున్న ఇలాంటి కార్మికుల కష్టాలను మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి వీరి కోసం చేనేత మగ్గాల కోసం 200 యూనిట్లు. కరెంటు మగ్గాల కోసం 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అమలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ





సందర్భంగా గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి మాట్లాడుతూ ఆనాడు పాదయాత్రలో భాగంగా చేనేత కార్మికుల కోసం మీ అందరికీ ఉచిత విద్యుత్తు అందిస్తామని మాట ఇచ్చి నేడు అమలు చేయడం వలన ఎందరో నేతన్నల కుటుంబాలలో వెలుగుని నింపారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**గోరంట్ల , మేజర్ న్యూస్ :** ప్రపంచ తల్లి వారోత్సవాల్లో చివరి రోజైన గురువారం అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి నెలా మొదటి బుధవారం జరుపుకొనే సామాజిక వేడుకలో భాగంగా గోరంట్ల మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు జరిపారని సూపర్వైజర్ నాగరాణి తెలిపారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ ఏరియా మరియు బోయ వీధి అంగన్వాడి సెంటర్ల లో జరిగే సామాజిక వేడుక లో సూపర్వైజర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు బాలింతలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాపించాలని, బిడ్డకు 6నెలలు నిండేవరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని



దీనివలన బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా వుంటుందని, తల్లి పాలు బిడ్డకు బ్యాలెన్స్ డైట్ అని, బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు తల్లిపాలలో ఉంటాయని, పోతపాలు త్రాగించడం బిడ్డకు ప్రమాదకరమని అవగాహన కల్పించారు. అంతే కాకుండా తల్లి బిడ్డకు పాలివ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నారాయణమ్మ, ఈశ్వరమ్మ సహాయకులు అరుణ, శారదమ్మ పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న డిజైనర్ జూజారే నాగరాజు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో భారత్ మండపం వద్ద జరిగిన 11వ చేనేత దినోత్సవం కేంద్ర ప్రభుత్వం వారు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వీక్షించుటకు దేశ నలుమూలల నుంచి కొన్ని వందల మంది చేనేత కార్మికులను, డిజైనర్లను అతిథులుగా ఆహ్వానించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో నివసిస్తున్న డిజైనర్, చేనేత కార్మికులు జూజారే నాగరాజుకు ఆహ్వానం అందింది. డిజైనర్ నాగరాజు చేనేత వృత్తిని చేస్తూ డిజైన్ నందు మంచి ప్రతిభను ఘనపరిస్తూ ఎన్నో అద్భుతాలను చేస్తూ గతంలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులను కైవసం చేసుకున్నారు. వీరి పనితనాన్ని గుర్తించి ఆగస్టు ఏడవ తేదీ గురువారం ఢిల్లీలో జాతీయస్థాయి విభాగంలో చేనేత డిజైన్ డెవలప్మెంట్ అవార్డును అందించారు. కేంద్ర చేనేత అండ్ జోడీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, హిమాచల్ పార్లమెంట్ సభ్యులు కంగానా రనోత్, హ్యాండ్లూమ్ కమిషనర్ బీనా, ఇతర శాఖల మంత్రివర్యులు, అధికారుల ద్వారా ఈ అవార్డును జూజారే నాగరాజు అందుకున్నరూ తదుపరి నాగరాజు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన చేనేత కార్మికుల వారి సంతోషాన్ని మద్దతును తెలుపుతున్నారని వారు తెలిపారు. ఈ అవార్డు చేనేత కార్మికులకే అంకితం అని తెలిపారు.

## అందరి చూపు ఆ ఇద్దరి పైనే!!

**- జాతీయ చేనేత దినోత్సవం లో పరిటాల, సందా సంభాషణ**

**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ సదస్సు. ఈ సదస్సులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ టీఎస్ చేతన్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు రేగాటిపల్లి మధుసూదన్ రెడ్డి తో పాటు పలువురు చేనేత ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు హాజరైన చేనేతలు, ప్రజల చూపు ఆ ఇద్దరు పైనే పడింది. ఆ ఇద్దరు ఎవరో కాదు... తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, చేనేత రంగానికి చెందిన ప్రముఖులు, టిడిపి నాయకులు సందా రాఘవలు. వీరిద్దరూ సమావేశ వేదికలో ఆద్యంతం దగ్గర దగ్గరగా మాట్లాడుకోవడం పలు అంశాలను ఒకరికొకరు వినడం గమనించిన స్థానికులు ఏమి మాట్లాడుకుంటున్నారోనని ఆ ఇద్దరు వైపే ఏకాగ్రత పెట్టడం



సమావేశంలో హైలెట్గా నిలిచింది. అదే సమయంలో స్వపక్షంలోనే విపక్షం ఉంది అంటూ సరదాగా మంత్రి సత్య కుమార్ యాదవ్ సందా రాఘవను ఉద్దేశించి మాట్లాడడం పలువురిలో నవ్వులు పూయించింది. చేనేత ప్రముఖులుగా నేతన్నల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న సందా రాఘవ వాటి పరిష్కారం మార్గాలను సైతం అంతకుమునుపే మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి మాటల ద్వారా వ్యక్తమవుతోంది. అంతకుమునుపు వేదిక పైకి వచ్చిన నాలుగేళ్ల చిన్నారిని పరిటాల శ్రీరామ్ దగ్గరకు తీసుకొని కుశల ప్రశ్నలతో మాట్లాడడం ఆ చిన్నారి కూడా సైగలతోనే జవాబు ఇవ్వడం సబికులందరికి వారి మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందంటూ ఏకాగ్రతగా వారు వైపు చూసే పరిస్థితి నెలకొంది.

## పల్లె ప్రజల సమస్యల పరిష్కారమే పరిటాల శ్రీరామ్ ధ్యేయం

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తుందని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 'మీ సమస్య మా బాధ్యత' కార్యక్రమాన్ని చేపట్టినట్లు



ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నట్లు తెదేపా మ్,మండల కన్వీనర్ కుచి రాము , టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు ముంటి మడుగు హర్ష వర్ధన్ తెలిపారు. . తాడిమర్రి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో వారు అతిధులుగా పాల్గొన్నారు . గ్రామంలోని గడప గడపకూ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉ%శీ%టుంది అని . మీ సమస్యలను తెదేపా పార్టి నాయకుల సమస్యలుగా భావించి పరిష్కర%శీ% కోసం కృషి చేస్తాము " అని అన్నారు. మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో తాడిమర్రి 2 కు సంబదించి మొత్తం దాదాపు 350 . వినతులు వచ్చి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు విశ్వనాథ్ , పక్కిర రెడ్డి ,గణేష్ , శ్రీనివాస రెడ్డి , రామోహన్ రెడ్డి ,మురళి గౌడ్ భాస్కర్ గౌడ్ ,మద్దినేని రమణ , ధను%శీ%జయ, కృష్ణమోహన్ , వినోద్ కుమార్ , దాసరి నాగేంద్ర , నగేష్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకాశవాణిలో దేశభక్తి గీతాలు ఆలపించిన విద్యార్థులు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాల వాణి కబంధ కార్యక్రమంలో దేశభక్తి గీతాలు ఆలపించేందుకు బుధవారం మండల కేంద్రానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆకాశవాణి కేంద్రానికి వెళ్లి దేశభక్తి గీతాలు, నాటికలు, సంభాషణలు ఏకపాత్రాభినయాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు దేశభక్తిపై అవగాహన కల్పించేందుకు ఆకాశవాణి బృందం ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషదగ్గ విషయమని విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు విద్యార్థి దశ నుండి దేశభక్తి అలవాటు చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఆకాశవాణి బృందం అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న , శ్రీహరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## అనంతపురం జిల్లా క్రికెట్ జట్టుకు బాలిక ఎంపిక

**– క్రికెట్ కోచ్ రాజశేఖర్.**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా జట్టుకు శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన ఎస్ నాగజ్యోతి ఎంపిక కావడం జరిగిందని క్రికెట్ కోచ్ రాజశేఖర్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ... ఆర్ డి టి స్పోర్ట్స్ సెంటర్లో గత 3 సంవత్సరాలుగా నాగజ్యోతి అనే విద్యార్థిని శిక్షణ పొందుతున్నదని తెలిపారు. ఈ శిక్షణ వల్లనే అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు.

## ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**రొద్దం, మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాలతో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక ప్రజాపిర్యాదుల పరి



ష్కార వేదిక గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పథకాలు అందని లబ్ధిదారులు అధికారులకు వినతులు అందజేశారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు, వివిధ కారణాల కారణంగా అందని వారు మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు మాదవనాయుడు, చంద్రమౌళి, చిన్నప్పయ్య, వెంకట్రామిరెడ్డి, మండల కన్వీనర్ నరహరి, టైలర్ అంజినేయులు, నీరుగంటి వీరాంజనేయులు, చెన్నకేశవులు, అక్బర్, చంద్రశేఖర్, దాసరి, కనుమప్ప, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా లగోరి ఎంపికలు

## - రాష్ట్ర స్థాయికి వెళ్ళనున్న చిన్నారులు - ఆల్ రౌండ్ ఛాంపియన్ లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలోని డివిబిఎస్ విద్యాలయ క్రీడా ప్రాంగణంలో లగోరి జిల్లా స్థాయి ఎంపికలను జరిపారు, ఈ ఎంపికలకు దాదాపు 250 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, లగోరి క్రీడ ప్రాచీనమైనదని 5000 సంవత్సరాల క్రితమే ఉన్నదని శ్రీకృష్ణుడు తన స్నేహితులతో కలిసి ఆడుకున్న ఆటగా చరిత్రలో ఉంది, అని లగోరి గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు,ఈ ఎంపికలలో లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు, రెండవ స్థానంలో చిన్మయ విద్యాలయ, జాయింట్ మూడవ స్థానాన్ని లోటస్ పబ్లిక్ స్కూల్, వాసవి విన్నర్స్ స్కూల్స్ నిలిచాయి, జిల్లా పరిషత్ పాఠశాల సంతేబిదనూరు, గౌడనహళ్ళి, శాసనకోట విద్యార్థులు వరుసగా 4 5 స్థానాలలో నిలిచారు, విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు ఎంపికైన విద్యార్థులు మైదుకూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఈ నెల 17న వెలనున్నారు, కార్యక్రమంలో విద్యాలయ కరస్పాండెంట్ భీమరాజు, రఘునందన్ గుప్తా, మల్లికార్జున, బిందు, ఉష, సరళ, అశ్వత్థ నారాయణ,పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సాయి స్వరూప్, శివ, సునీల్ కుమార్, శైలజ, లోకేశ్వరి, సావిత్రి, అరుణ పాల్గొన్నారు.



# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించాలి

## - బిడ్డకు తల్లిపాలు అందించడం వల్ల బ్రెస్ట్ కాన్సర్ ప్రమాదం సమదూరం
## - తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో సిడిపిఓ రాధిక

కదిరి, మేజర్ న్యూస్ : బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలు తప్పనిసరిగా తాపించేలా తల్లులకు అవగాహన కల్పిం చాలని కదిరి సిడిపిఓ రాధిక పేర్కొన్నారు. గురువారం సీడీపీవో కార్యాలయంలో సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలతో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సమావేశం లో సిడిపి వో రాధిక మాట్లాడు తూ తల్లిపాలు తాగే పిల్లల్లో రోగనిరోధకశక్తి పెంపొందుతుందన్నారు. తల్లిపాలు అందిం చడం వల్ల బిడ్డతో పాటు తల్లికి కూడా ఉపయోగాలున్నాయన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ఆక్సిటోసిన్ అనే సహజమైన హార్మోన్ విడుదల అవుతుం దని, దీనికరణంగా తల్లికి ప్రసవ అనం తరం ఒత్తిడి లేకుండా ఉంటుందన్నారు. అంతేకాక తల్లిపాలు ఎక్కువ నెలలు అందించిన తల్లులకు బ్రెస్ట్ కాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుం దన్నారు. తల్లిపాల లోనే అన్నిరకాల పోషకాలు ఉంటా యని, పుట్టిన సమ యం నుండి 6 నెలల వరకు తల్లిపాల సంరక్షణ సరిపోతుం దని, ఎటువంటి ఘన లు ,ద్రవ ఆహారాలు ఇవ్వనవసరం లేద న్నారు. .తల్లిపాల ప్రాముఖ్యత, తల్లి ఒడిలో బిడ్డ వెచ్చగా ఉండేలా కంగారూ శిశు రక్షణ విధానం, తదితర శిశు సంరక్ష ణాలపై అంగన్వాడీ పరిధిలోని ప్రతీ గర్భిణీ, బాలింతలకు అంగన్వాడీ సిబ్బంది తెలియజేయాలన్నారు. రక్తహీనత, పోషకా హారలోపం వంటివి లేకుండా అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ ఎం లు చూడాలని, వ్యాధి నిరోధక టీకాలు ఎప్పటి కప్పుడు వేయిస్తూ, ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ ఉండాలన్నారు. తల్లిపాలు ప్రాముఖ్యతపై ప్రతీ గర్భిణీ, బాలింతలకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మీదేవి, మమత , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - డైరెక్టర్ గంగులప్ప పిలుపు



నల్లమాడ, మేజర్ న్యూస్ :నల్లమాడ ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని స్థానిక సహకార సంఘం కార్యాలయంలో నిర్వ హించడం జరుగుతుందని అందుకోసం విజయవంతం చేయాలని సహకార సంఘం సభ్యుడు యనమల వైసి గంగులప్ప నాయుడు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న మిత్రులు శ్రేయోభిలాషులు, నాయకులు, అభిమానులు, ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్ర మానికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి నియోజక వర్గ శాసన సభ్యు రాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు తది తరులు హాజరవు తారన్నారు. వారి సహకారంతోనే డైరెక్టర్ పదవి నియామకం జరిగినట్లు తెలిపారు. తనపై ఎంతో నమ్మ కమంతో ఈ పదవికి ఎంపిక చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి పల్లె సింధూర రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రయాణీకులనుండి ఫిర్యాదులు రాకుండా చూడాలి : డీఎం

కదిరి, మేజర్ న్యూస్ : ఏపీఎస్ఆర్టీసీ బస్టాం డు కు విచ్చే యు ప్రయాణికుల నుండి ధరలు,వస్తు నాణ్యతపైన ఎలాంటి ఫిర్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని కదిరి బస్టాం డులో స్టాల్స్ నిర్వ హించే వ్యాపార వేత్తలకు డిపో మేనే జర్ బి.మైనోద్దీన్ తెలిపారు. గురువారం నాడు న బస్టాండు వ్యాపారస్తులతో, టెండరు ఔత్సాహికు లతో వచ్చే బుధవారం శ్రీ సత్య సాయి జిల్లాలో జరగబోవు టెండర్లపైన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, స్టాల్స్ వేయు విధానం పైన అవగాహన కల్పిం చారు. నూతన వ్యాపా రస్తులను ప్రోత్సహిం చేందుకు ప్రజా రవణా సంస్థ అధికారి మధూసూదన్ ప్రొత్స హిస్తున్నారని డిపో మేనేజరు తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ అధికారి నాగ సుబ్బయ్య, ఆఫీసు సిబ్బంది రియాజుల్లా, కార్గో సూపర్వైజరు శ్రీనివాసులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# క్రికెట్ కిట్ల వితరణ

మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు పీవీ,నరేంద్ర, గ్రామీణ విద్యార్థుల క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడానికి ఇరవై వేల రూపాయల విలువ చేసే క్రికెట్ టోర్నమెంట్ కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి,పీడీ,అరుణ సహచర తోటి ఉపాధ్యాయ సిబ్బంది , విద్యార్థుల సమక్షంలో క్రికెట్ టోర్నమెంట్ కిట్లను పాఠశాలకు వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా..పాఠశాల విద్యార్థులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నరేంద్రకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# ఆర్‌డిటి సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించాలి

## - హిందూపురం తహశీల్దార్‌కు వినతి

హిందూపురం మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఐదు దశాబ్దాలకు పైగా పేద,బడుగు,బలహీన వర్గాలకు నిస్వార్ధంగా సేవలను అందిస్తున్న ఆర్ డి టి సంస్థ కు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్దరించాలని స్థానిక పట్టణంలోని హిందూపురం తహసిల్దార్ కార్యాలయం లో గురువారం డిప్యూటీ తహసిల్దార్ కి పలువురు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా కార్యాలయం వద్ద సేవ్ ఆర్ డి టి పేరుతో నినాదాలు చేశారు. ఆర్ డి టి సంస్థ కు చెందిన ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



# రైతు కృష్ణమూర్తి భూమిలో హాఫ్ మూన్ మోడల్ ఏర్పాటు..

మడకశిర మేజర్ న్యూస్:డీపీఎం లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఎంఎంటీఎల్,రమేష్ మరియు రైతు సాధికార సంస్థ సిబ్బంది సమక్షంలో సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఉగ్రేపల్లి గ్రామంలోని రైతు కృష్ణమూర్తి భూమిలో గురువారం హాఫ్ మూన్ మోడల్ నిర్మాణం నిర్వహించబడింది. హాఫ్ మూన్ మోడల్ అనేది వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఎత్తు భూముల్లో అమలు చేయబడే అత్యంత ప్రభావవంతమైన పద్ధతి.ఈ మోడల్‌ను అర్ధచంద్రాకారంలో రూపొందించి సుమారు ఐదు అడుగుల ఎత్తు , రెండు అడుగుల వెడల్పుతో నిర్మించారు. దీని ద్వారా పంటల అభివృద్ధికి తోడ్పాటు అందుతుంది మరియు భూగర్భజల స్థాయి మెరుగవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నీటి పరిరక్షణ పద్ధతుల పట్ల అవగాహన పెరిగింది.ఈ మోడల్‌ను చూసిన రైతులు తమ భూముల్లో కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని నిర్ణయించారు. ఈ ప్రయోగం శాస్త్రీయంగా విజయవంతమవుతుందని నిర్వాహకులు నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



# బాబు మోసాలు ప్రజలు గుర్తించాలి...

## - మాట తప్పడం చంద్రబాబు నైజం



నల్లమాడ, మేజర్ న్యూస్ : బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా గురువారం వైఎస్ఆర్సిపి మండల కన్వీ నర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి ఆధ్వ ర్యంలో ఎర్రవంకపల్లి, వెల్లమద్ది, కొండకిందతండా గ్రామాలలో కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్య కర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అధికారంలోకి రాక మునుపు ఎన్నో వాగ్దానాలు ప్రజలకు ఇస్తారని గెలిచిన తర్వాత, ఆ వాగ్దానాలను ఎలా ప్రజలకు మోసం చేయాలని ఆలోచన చేసేది ఎక్కువ అని మండి పడ్డారు. జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందినట్లు తెలిపారు. కార్య క్రమంలో సర్పంచులు రజనీకాంత్ రెడ్డి, బొజ్జ నాయక్, లింగమూర్తి, పార్వతి బాయి, నాయకులు జయరాం రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కుల్లాయి నాయక్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎన్ హెచ్ భాష , ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేంద్ర నాయక్, నారాయణ స్వామి నాయక్, సతీష్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు జయమ్మ, సీతారాం, మంగే నాయక్ భయ్యారెడ్డి, చంద్రహాస్ రెడ్డి, రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, సలీం భాష తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కమిటీల ఏర్పాటు

## - మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక నగర పంచాయతీ పరిధిలో ప్రతి ఎలక్షన్ వార్డు నందు స్వచ్ఛ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర పంచాయతీ పరిధిలోనిప్రతి వార్డు నందు వార్డు కౌన్సిలర్ స్వచ్ఛ కమిటీకి చైర్మన్ గా వ్యవహరించనున్నారు. సచివాలయం సంబంధించి ఇంజినీరింగ్, శానిటేషన్, మహిళా పోలీస్, ఏ ఎన్ ఎం శాఖల సెక్రెటరిలు మరియు ఆర్పీ లు స్వచ్ఛ అంబాసిడర్స్ గా వ్యవహరించ నున్నారు. ప్రతి వీధి నుండి ఒక స్వచ్ఛ అంబాసిడర్ ను ఏర్పాటు చేసి వారి ద్వారా వీధులలో పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై ప్రజలకు వారు అవగాహన కల్పించనున్నారు. పట్టణ ప్రజలు సహకరించి స్వచ్ఛ మడకశిర కు తమ వంతు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు.

# గ్రంథాలయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయం నందు గురువారం విశ్వకవి నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్ర నాథ్ ఠాగూర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో భాగంగా రవీంద్ర నాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు రచించిన పుస్తకాలను పుస్తక ప్రదర్శన గావించారు. వారు రచించిన పుస్తకాలను గురించి పాఠకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్. మల్లికార్జున, గ్రంథాలయ సిబ్బంది మంజునాథ్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ల సమావేశం

## - విద్యార్థుల జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి.. - ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు..

## - ప్రతి ఫిజికల్ డైరెక్టర్ యోగ నేర్చుకుని పిల్లలకు నేర్పించాలి.. - రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆర్యభట్ట ఆడిటోరియంలో గురువారం జేఎన్టీయూఏ అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ల 16 వ సమీక్ష సమావేశం స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మెన్ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, జేఎన్టీయూఏ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి ఆచార్య టి. నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ ఉపకులపతి, స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మెన్ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, వీరితో పాటు స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి ఆచార్య టి. నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో క్రీడలు ఒక భాగం అని విద్యార్థుల సర్వతో అభివృద్ధి కి మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ప్రతి కళాశాలలో క్రీడలు నిర్వహించడానికి అవసరమైన సహాయం విశ్వవి ద్యాలయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడంలో ఫిజికల్ డైరెక్టర్ల పాత్ర ముఖ్యమని మీరంతా ముందుండి విద్యార్థుల సర్వతో ముఖాబి వృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 2024 - 25 వ సంవత్సరంలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.





అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. క్రిష్ణయ్య 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించవలసిన క్రీడల గురించి, క్రీడలలో పాల్గొనే క్రీడాకారుల గురించి, మాట్లాడుతూ.. ఫిజికల్ ఎడ్యుకేషన్ లో యోగాకు చాలా ప్రాముఖ్యత ఉందని ప్రతి ఫిజికల్ డైరెక్టర్ యోగా నేర్చుకొని పిల్లలకు యోగ నేర్పించాలని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు అందరు ఆటలపోటీలలో యోగాలో తప్పని సరిగా పాల్గొనాలని తెలిపారు. సాంకేతిక సమాజంలో క్రీడలు యొక్క పాత్ర చాలా ఉందని విద్యార్థులు సెల్ ఫోన్ లలో కాలక్షేపం చేస్తూ తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని అటువంటి వారిని సరియైన మార్గములో వేల్లవలేనంటే క్రీడలు మాత్రమే వారికి ఉపయోగపడుతాయని, తద్వారా శారీరక, మానసిక వత్తిడి నుండి బయటపడగలరని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్తాయి లో రాణించి విశ్వవిద్యాలయలకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఇందులో ఫిజికల్ డైరెక్టర్ల పాత్ర చాలా ఉంటుందని తెలిపారు.

ఈ సందర్బంగా స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఆచార్య టి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరానికి సంబంధించి సుమారు 200 మంది క్రీడాకారులు సౌత్ జోన్, అల్ ఇండియా స్థాయి లో క్రీడాకారులు వివిధ క్రీడలలో పాల్గొని క్రీడా సర్టిఫికెటట్స్ పొందారని ఈ సంవత్సరంలోనే పెన్కాక్ సిలాట్ మెన్, ఉమెన్ క్రీడలకు సంబంధించి ఒక గోల్డ్ మెడల్ ఒక సిల్వర్ మెడల్ మూడు బ్రాంజ్ మెడల్స్ మొత్తం ఐదు మెడల్స్ వచ్చాయని తెలియజేస్తూ ఈ భాగంలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించాడు. ఈ సర్టిఫికేట్స్ ఆధారంగా ఉన్నత విద్య నందు మరియు ఉద్యోగ అవకాశాలు ఉపయోగించుకోవాలని తెలిపారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థులకు ఆర్ధిక సహాయం వారికి కావలసిన క్రీడా సదుపాయాలను అందించడం జరిగిందన్నారు. ఈ దిశగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్బంగా బెంగళూరు నార్త్ యూనివర్సిటీ, కోలార్ లో 14-04-2025 నుండి 16-04-2025 వరకు జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పెన్కాక్ సిలాట్ మెన్, ఉమెన్ పోటిలలో మన జె.ఎన్.టి.యూ విశ్వవిద్యాలయంకు చెందిన క్రీడాకారులు పథకాలు సాధించారు, పథకాలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉపకులపతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ టి. నారాయణ రెడ్డి నగదు బహుమతిని వారికి సంబంధించిన సర్టిఫికెట్స్ ను అందజేశారు. కార్యక్రమంలో జెఎన్టియుఏ ఫిజికల్ డైరెక్టర్ బి. జోజిరెడ్డి, సుమారు 80 మంది వ్యాయమ అధ్యాపకులు పాల్గొన్నారని తెలిపారు.

# అహుడ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

## ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, అహుడ చైర్మన్ టీసీ వరుణ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం, హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉన్న ఎంఐజి లేఅవుట్ల పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో అహుడా చైర్మన్ టి. సి.వరుణ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వివిధ పట్టణాలలో ప్రణాళిక బద్ధంగా సరసమైన ధరలకు టైటిల్ తో కూడిన రెసిడెన్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ద్వారా ఎంఐజి లేఅవుట్లను అహుడా ద్వారా చేపట్టాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం జీవో నెంబర్ 148 ద్వారా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ కింద ఉన్న ఎంఐజి లేఅవుట్ లకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం లాంచ్ కాబడిన ఎంఐజి లేఅవుట్లలో ఇప్పటివరకు కేటాయించని ప్లాట్లను కమర్షియల్ యాక్షన్ విధానంలో అమ్మడానికి, అనేక రకాల ఆదాయ వర్గాల వారికి అలాగే ఒకే కుటుంబంలో ఎంతమందికైనా ప్లాట్లు కొనుటకు వెసులుబాటు కల్పించడం జరిగిందని ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు. అనంతపురం, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ని లేఅవుట్లు, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని లేఔట్లలో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. బుకింగ్ కానీ ప్లాట్లకు త్వరలో కమర్షియల్ యాక్షన్ విధానంలో అమ్మడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గుంతకల్ గుత్తి లేఅవుట్ లో అనంతపురం రూరల్ మండలంలోని రాజన్న పల్లి రాయదుర్గం నియోజకవర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గం తడకలేరు తదితర ప్రాంతాలలో కమర్షియల్, మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ కన్వెన్షన్ హాల్ అభివృద్ధి పనుల కు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు దుష్యంత్,హరీష్, రేవంత్ ప్రసాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించేలా చేనేత కళను ప్రోత్సహించిన ప్రధాని మోడీ

## - బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: చేనేత కళ ను దేశం గర్వించేలా మార్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న ఆప్కో చేనేత వస్త్రాలయంను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, దుద్దుకుంటే వెంకటేశ్వర రెడ్డి, దేవి రెడ్డి లక్ష్మీదేవి, సీ అశోక్ రెడ్డి, యల్ నాగేంద్ర కుమార్,శాంత కుమార్, మల్లిక రంజిత్ నాయక్, శ్రీనివాసులు, చలపతి, రాజేష్,మల్లోబులు పామిశెట్టి నాగరాజు,అయ్యన్న నాగేంద్ర, గణేష్,హరీష్,ప్రవీణ్ సురేంద్ర,ఆనంద్ లు సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ నేడు జరుపుకుంటున్న "చేనేత దినోత్సవం" కేవలం ఒక జ్ఞాపక దినం కాదని, దేశ శ్రమజీవుల గౌరవంగా బీసీ సోదరుల కళా ప్రతిభను దేశ ఆత్మకి దర్పణం వేసే రోజు అన్నారు. నరేంద్ర మోడీ చేనేత స్వావలంబన స్వాతంత్ర్యం మూలాలు పై శ్రద్ధ పెట్టారని, చేనేత అంటే కేవలం ఒక హస్తకళ కాదని, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయుధం అని దేశానికి చాటుతున్నారని కొనియాడారు.నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణ, మౌలిక వసతులు, మిషన్ మోడ్ సపోర్ట్ హస్తకళ మేళాలు జాతీయ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోలు దేశవాళీ మార్కెట్ నుంచి అంతర్జాతీయ వేదికల వరకు చేనేతను చాటి చూపించటం ద్వారా లొకల్ గ్లోబల్ ఆర్డర్ల కు ఈ కామర్స్ మార్కెట్ హ్యాండ్లూమ్ మార్క్ హ్యాండ్లూమ్ ఇండియా ద్వారా నాణ్యత గుర్తింపు ప్రపంచ వ్యాప్తంగా బ్రాండ్ కల్పించడం జరిగిందని తెలిపారు. చేనేత కొనండి చేనేత ధరించండి చేనేత గౌరవించండి అని బిజెపి పిలుపునిస్తుందని తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు,
ఓడి చెరువు

# తహశీల్దార్ కార్యాలయాన్ని పునఃప్రారంభించిన ఆర్డీవో

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఇటీవల మరమ్మతులు చేపట్టి గురువారం కార్యా లయాన్ని పునః తిరిగి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పెనుగొండ రెవెన్యూ డివిజన్ అధికారి ఆనంద్ కుమార్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ముందుగా ఆర్డీవోకు నవోదయ పాఠశాల విద్యార్థులు బ్యాండ్ మేళాలతో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రానున్నటు వంటి రోజుల్లో కార్యాలయ సిబ్బంది మంచి ఆహ్లాద కరమైన వాతావరణంలో విధులు నిర్వర్తించ డానికి ఎంతో చక్కగా ఉందని తెలియజే శారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించి, అన్ని రాజకీ య పార్టీల నాయకు లను ఆహ్వానించి ప్రసాదాలను అంద జేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు మండలంలోని ఆర్ ఐ, వీఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికే మీ సమస్య- మా బాధ్యత

-సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్



**రాప్తాడు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య –మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మరూరు సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్ అన్నారు . బుధవారం మండల పరిధిలోని మరూరు గ్రామంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ఆధ్వర్యంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ముందుగా గ్రామస్తుల నుండి వినతులు స్వీకరించారు అనంతరం సహకార సంఘ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో కూటమి ప్రభుత్వంలో ఊరూరా సిసి రోడ్డు నిర్మించి , తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ గోకులం షెడ్లు రైతులకు ఉచితంగా డ్రిప్పు పరికరాలు లాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు అదే విధంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో నియోజ కవర్గంలో గత ప్రభుత్వం ఎన్నడూ చేయలేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు జరుగుతున్నాయని ఇంకా ప్రజల నుండి సమస్యలు తెలుసుకోవడానికి వాటి పరిష్కారానికి మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం నిర్వహించి తెదేపా నాయకులను గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తుందని అన్నారు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి చేస్తుందని సూచించారు . గ్రామాల్లో ఎక్కువగా పెన్షన్లు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ సరిగా లేకపోవడం వల్ల వారికి నగదు జమ కాలేదని ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు అదేవిధంగా రైతులు రీసర్వే జరిగిన ప్రాంతాల్లో ఎల్ పి నెంబర్ అందరికీ ఒకటే ఇవ్వడం వల్ల ఎక్కువ భూమి ఉండడం వల్ల కొన్ని సంక్షేమ పథకాలు అందడం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు అధిష్టానం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట , గంగలకుంట రమణ , క్లస్టర్లు నారాయణస్వామి, రాము , తెదేపా నాయకులు డిష్ వెంకట్రాముడు, సూరి, కదిరప్ప , వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# హిందీ పోటీ పరీక్షల బ్రోచర్ విడుదల చేసిన మంత్రి అచ్చెన్నాయుడు..

ప్రాథమిక స్థాయి నుండి హిందీని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి ఎస్.గైబువల్లి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లితో కూడిన ప్రతినిధుల బృందం వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక, పారిశ్రామికాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కె. అచ్చన్నాయుడు ని కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి నుండి హిందీ భాషను ఒక పాఠ్యాంశంగా చేర్చి దేశ అధికార భాషను విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే నేర్చుకునే అవకాశం కల్పించాలని విన్నవించారు. 6 నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు హిందీ పోటీ పరీక్షలకు సంబంధించిన బ్రోచర్ ను మంత్రి అచ్చన్నాయుడు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ.. హిందీ ప్రచారసభ హైదరాబాద్ స్థాపించబడి 90 సంవత్సరాలు పూర్తి చేసుకొని లక్షల మంది విద్యార్థులకు హిందీ భాషను నేర్పించడమే కాకుండ వేలమంది విద్యార్థులను హిందీ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దినందుకు హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రతినిధులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందీ భాషకు సంబంధించిన విషయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్. గైబువల్లి మాట్లాడుతూ.. హిందీ భాషను ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు నేర్చుకోవడం వలన వారు హిందీ భాష మీద గట్టి పట్టు సాధిస్తారని హిందీ భాష నేర్చుకోవడం వలన భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఎక్కడైన ఉద్యోగ, ఉపాధి పొందవచ్చునని హిందీ భాషను విదేశాలలో కూడ పాఠశాలలో ఆప్షనల్ సబ్జెక్టుగా చదివే అవకాశాన్ని విద్యార్థులకు అక్కడి ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని దీనివలన విదేశాలలో కూడ ఉ ద్యోగ ఉపాధి పొందవచ్చునని తెలిపారు. హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడే వివిధ పాఠశాలలో, ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు వారి వారి హిందీ పాఠ్యపుస్తకాలలోని అంశాల మీద పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాయని పోటీలో విజేతలకు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో, పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన వారికి నగదు బహుమతి, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ప్రముఖుల చేతుల మీదుగా బహుకరించబడునని, పోటీ పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం ఇవ్వబడునని, ఈ పోటీ పరీక్షలలో హాజరు కావడం వలన విద్యార్థులకు హిందీ భాషపై అపార జ్ఞానం, సమయపాలన మీద అవగాహన కలుగుతుందని పాఠశాల స్థాయి నుండే పోటీ పరీక్షల మీద ఒత్తిడి లేకుండా, భయం లేకుండా పరీక్ష వ్రాయటం అలవాటవుతుందని, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని రాష్ట్రంలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ అధ్యక్షుడు సి.ఎల్.నాయుడు, ప్రచారక సంచాలకులు కొనే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో

# డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు జిల్లాస్థాయి, రాయలసీమ జోనల్ స్థాయిలో జరిగిన క్విజ్ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని స్థాపించి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎన్ ఆర్ సి (నోడల్ రిసోర్స్ సెంటర్ ) ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆగస్టు 1వ తేదీన అనంతపురంలో జిల్లాస్థాయి పోటీలు కె. ఎస్. ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించగా జిల్లాలోని 6 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి బి. అనిల్ కుమార్ ద్వితీయ బిఏ, జి.వనేష్ ద్వితీయ బిఏ, బి ఇందు తృతీయ బిబిఏ సాధించినట్లు తెలిపారు. జిల్లాస్థాయి పోటీలలో సత్తా చాటి జోనల్ స్థాయికి అర్హత పొందినట్లు తెలిపారు. రాయలసీమ జోనల్ స్థాయి క్విజ్ పోటీలు 2025 ఆగస్టు 6వ తేదీ కడప ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించగా అక్కడ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. క్విజ్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ఆదినారాయణ, వైస్ ప్రిన్సిపల్ టి. ఎన్ మస్తానప్ప, రాజనీతి శాస్త్ర జ్ఞాపకులు ఎం. సిరాజ్ అలీ ఖాన్, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ జి. అయ్యన్న, కామర్స్ అధ్యాపకులు బి. రామాంజనేయులు, ఇతర అధ్యాపకులు అభినందించారు.



# గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ గారి 84వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శీను నాయక్ మాట్లాడుతూ, "ఠాగూర్ కేవలం కవి మాత్రమే కాదు, ఒక దార్శనికుడు, తత్వవేత్త. ఆయన రచనలు, గీతాంజలి వంటి గొప్ప కావ్యాలు ప్రపంచ సాహిత్యంలో ఎప్పటికీ నిలిచిపోతాయి," అని అన్నారు. గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమని భావించిన రవీంద్రుడు శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట వాల్మీకి ప్రతిభ అనే నాటకాన్ని రచించిన విశ్వకవి, తరువాత అనేక నాటకాలు రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన చిత్రాంగద నాటకం ఆయనకు మంచిపేరు తెచ్చింది. ప్రకృతి – ప్రతీక అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారుఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కొంతమంది విద్యార్థులు ఠాగూర్ గారి గురించి ప్రసంగించారు, మరికొందరు ఆయన రాసిన కవితలను చదివి వినిపించారు. గ్రంథాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు ఈ సభలో పాల్గొని, ఠాగూర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభ ద్వారా యువతలో సాహిత్యం పట్ల ఆసక్తి పెంచడం తమ లక్ష్యమని గ్రంథాలయ అధికారి తెలిపారు. ఠాగూర్ గారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సృజనాత్మకంగా ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు.

# చేనేత కార్మికులకు కంటి వైద్య చికిత్సలు అందించడం నాకెంతో తృప్తిని ఇచ్చింది

**రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత కార్మికులకు కంటి వైద్య చికిత్సలు అందించడం నాకెంతో తృప్తిని, సంతోషాన్ని కలిగించిందని జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల తన క్లినిక్ లో 35 మంది చేనేత కార్మికులకు కంటి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇటువంటి కార్యక్రమం చేపట్టడం పట్ల చేనేత కార్మికులు కూడా తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## చేనేత దినోత్సవ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్ట ణంలోని ప్రపంచ చేనేత దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ సిపిఎం ఆధ్వర్య ంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి చేనేతల సమస్యల మీద వినతి పత్రం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చేన ేత రాజధాని గా వున్న ధర్మ వరంలో చేనేత క్లస్టర్ ఏర్పాటుకు తోడ్పాటుగా కూటమి ప్రభుత్వం ఉండాలని, చేనేత కార్మికులు ఆత్మహత్యలు ఆగాలంటే వారికీ ఉపాధిహామీ గా చేనేత క్లస్టర్ ఎంతో ప్రాముఖ్యం అని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు దౌల, రాజు, నరసింహ, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి సభ్యుడిపై టీడీపీ నాయకుల దాడి అమానుషం

**అనంతపురం బీసీసెల్ జిల్లా అధ్యక్షులు కురుబ దేవేంద్ర**



**కూడేరు మేజర్ న్యూస్:–** వైఎస్ఆర్సిపి శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్ పై టిడిపి నాయకులు దాడి చేయడం అమానుషమని అనంతపురం బీసీసెల్ జిల్లా అధ్యక్షులు కురుబ దేవేంద్ర మండిపడ్డాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ దాడి రమేష్ యాదవ్ మీద జరిగిన దాడి మాత్రమే కాదు,రాష్ట్రం లోని బడుగు, బలహీన వర్గాల అందరి మీద జరిగిన దాడి గా పరిగనించాలిఅని.రాష్టంలో ప్రజా స్వామ్యం లేదు, నారావారి రెడ్బ్బుక్ రాజ్యం నడుస్తుంది. పులివెందుల జడ్పీటీసీ బై ఎలక్షన్ లో పజాస్వామ్య పద్ధతిలో కాకుండా, ఆరాచక పద్ధతి లో గెలుపొందాలని చూస్తున్నారు. డబ్బు, మద్యం,విచ్చాలవిడిగా పంపిణి చేస్తున్నారు అని తెలిపారు.జరిగిన ఘటన లో ఈసీ వెంటనే స్పందించి, దాడి చేసిన టీడీపీ నాయకులు పై తగిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీసెల్ జిల్లా అధ్యక్షులు కురుబ దేవేంద్ర రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి గోగుల పుల్లయ్య రాష్ట్ర కార్యదర్శి నవీన్ కుమార్ఉన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్‌కు అంత్యక్రియలు

### - ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ
### - ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్ రమేష్ మృతదేహానికి అనంతపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్నాళ్లుగా ఇతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిన్న ఇతను అనంతపురంలో చనిపోయాడు. ఈ మృతదేహాన్ని స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులోని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచారు. ఈరోజు స్థానిక ఆరవ రోడ్డులోని శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ .జగదీష్, రమేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరుపున ఎస్పీ ఒక లక్ష రూపాయలు మృతుడి భార్య రామలక్ష్మికి అందజేయించారు. ఈ అంత్యక్రియలు కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నీలకంఠ, ఎస్సై లోకేష్, కంబదూరు ఏఎస్సై ఓబుళపతి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, లక్ష్మినారాయణ, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, బ్యాచిమేట్లు, కంబదూరు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరించండి



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణం నుంచి పెద్ద ఎత్తున మండలంలోని ఆర్డిటి అభిమానులు ఆధ్వర్యంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ ర్యాలీ చేసుకుంటూ తహసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ భూ సర్వే డిప్యూటీ తహసిల్దార్ యునాష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి అభిమాన సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు ఉదుగూరు టి శంకర్, చిట్నడుకు శివన్న, నారాయణప్ప, కెంచప్ప, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివకుమార్ మరియు ఉప్పర్లపల్లి శివన్న, పేలు బండ ప్రసాద్, నిద్ర గట్ట మంజునాథ్, వలస బసవరాజు, నాగరాజు, గురు శాంతమ్మ, తులసమ్మ, లక్ష్మి, మెంబర్ సిద్దేశ్, వీరాపురం సురేష్, జీకే నరసింహమూర్తి, కాచికుంట రాజప్ప, రాజేష్, కెంకెర నర్సిం మూర్తి, అరుణ, యోగేష్, ఆలుదపల్లి నరసింహా మూర్తి, జ్యోతి, మండలంలోని ఆర్ డి టి అభిమాన మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళా హత్య కేసులో నిందితునికి రిమాండ్



పరిగి మేజర్ న్యూస్:పరిగి పోలీస్ స్టేషన్లో ఈ నెల 3వ తేదీన జరిగిన హత్య కేసులో నిందితుడిని పరిగి పోలీసులు అరెస్ట్ చేసి గురువారం రిమాండ్కు తరలించారు. పరిగి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెనుకొండ సీఐ రాఘవన్ ఎస్సై రంగడు యాదవ్‌తో వివరాలు వెల్లడించారు. హత్యకు కారణం బోయ నాగరాజును సనక్క అవమానకరంగా పలుమార్లు మాట్లాడడంతో హత్య చేసినట్లు తెలిపారు. ఈ నెల 3వ తేదీన కోడిగెనహళ్లి పంచాయతీ సాయినగర్, సెయింట్ మేరీ స్కూల్ వెనుక భాగంలో జరిగిన వివాహిత హత్య సన్నక్క(50 )ను శ్రీ రంగరాజు పల్లి గ్రామానికి చెందిన బోయ నాగరాజు (36) కట్టితో తలపై దాడి చేసి హత్య చేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు, పెనుకొండ డీఎస్పీ నర్సింగప్ప పర్యవేక్షణలో పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రాఘవన్ పరిగి పిఎస్ సబ్-ఇన్స్పెక్టర్ రంగడు తన సిబ్బందితో పాటు ప్రత్యేక బృందం గా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించినారు.కేసు దర్యాప్తులో భాగంగా పెనుకొండ సీఐ పరిగి ఎస్ఐ ముద్దాయి ఆచూకీ గురించి చర్చిస్తుండగా గురువారం 7వ తేదీ ఉదయం 09.00 గంటలకు పరిగి మండల రెవెన్యూ అధికారి వీఆర్వో క్రిష్ణమూర్తి దగ్గర హాజరయ్యి ముద్దాయి బోయ నాగరాజు పరిగి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు.సిఐ రాఘవ ముద్దాయిని మధ్యవర్తుల సమక్షం లో విచారించి ముద్దాయిని జుడీషియల్ రిమాండ్ నిమిత్తం జే ఎఫ్ సీఎం మడకశిర వద్ద హాజరుపరిచారు.

## హజ్ యాత్రికుల ఖాతాల్లో లక్ష రూపాయలు సబ్సిడీ జమ

### - ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన మాట నిలుపుకున్న కూటమి ప్రభుత్వం




హిందూపురం మేజర్ న్యూస్: గత సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకుంటూ హజ్ కి వెళ్ళే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సబ్సిడీని వారి ఖాతాలో గురువారం జమ చేయడం జరిగిందని. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అభివృద్ధికి పాటు పడేది ఉమ్మడి కూటమి ప్రభుత్వం అని మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు డైమండ్ బాబా, మైనార్టీ నాయకులు అజ్మతుల్లా, ఇందాద్ లు పేర్కొన్నారు. అమరావతిలో చంద్రబాబు నాయుడు హజ్ యాత్రకు వెళ్లే హాజీ లకు లక్ష రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.థాంక్యూ సీఎం ,ఉమ్మడి కూట ప్రభుత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులను గత వైసిపి ప్రభుత్వం ఓటు బ్యాంకు గానే పరిగణించి వారి ఓట్ల ను కొల్లగొట్టుకొని వారికి ఎటువంటి పథకాలు అందజేయలేదు అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఇచ్చిన రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలను , మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వచ్చే సబ్సిడీ రుణాలు కూడా వైసిపి ప్రభుత్వం వారికి దూరం చేసింది అన్నారు. కానీ కుటుంబ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత లక్ష రూపాయలు హజ్ యాత్రలకు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అయితే హజ్ కు వెళ్లే యాత్రికులు ఆంధ్రప్రదేశ్ సంబంధించిన విమానాశ్రయం నుంచి వెళ్లే విధంగా దరఖాస్తులు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాల్లో నుండి హజ్ యాత్ర ప్రారంభిస్తే అటువంటి వారు ఈ సబ్సిడీ వర్తించదని, కాబట్టి హజ్ యాత్రికులు ఈ విషయాన్ని గమనించి విజయవాడ నుంచి వెళ్లే విధంగా దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మైనార్టీలకు ఇమామ్, మోదిన్ లకు రూ.10,000 వేతనాలు అందించడం జరిగిందన్నారు. త్వరలోనే దుల్హన్ పథకం కూడా ప్రారంభం కాబోతుందని తెలిపారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో జామియా మసీదు కోసం రెండున్నర కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని ,మైనార్టీ సోదరుల కుటుంబాలు వెలుగు నింపాలని 260 మందికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేసే విధంగా రుణాలను విడుదల చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇంకా ముస్లింలకు అనేక రకాల ఉపయోగపడే పథకాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోవా వేదికగా ఓబీసీ జాతీయ మహాసభ

### - 10వ జాతీయ ఓబీసీ మహాసభలో రమేష్ గౌడ్ కీలక ప్రసంగం
### - విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు న్యాయం జరగాలి..
### - మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఓబీసీ జాతీయ ఛైర్మన్ బాబన్ రావు చేతుల మీదుగా సన్మానం

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో బీసీలకు సముచిత రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గోవా వేదికగా 10వ జాతీయ ఓబీసీ మహాసభ ఘనంగా జరిగింది. గోవాలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ మహాసభల్లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, ఓబీసీ మహా సంఘ్ జాతీయ ఛైర్మన్ బాబాన్ రావ్ తైవాడే, జాతీయ కార్యదర్శి సచిన్ రాజుర్కర్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జనరల్ సెక్రటరీ నాగమల్లేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీ నుంచి ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ తో పాటు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్ రావు, కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, బాబాన్ రావ్ చేతుల మీదుగా రమేష్ గౌడ్ కు సన్మానం జరిగింది. బీసీల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషిని వారు అభినందించారు. కార్యక్రమంలో రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాం న్నారు. కానీ నేటికీ సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం పోరాటాలు చేయాల్సి వస్తోందన్నారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల దాకా, విద్యా రంగం నుంచి సేవా రంగం వరకు ప్రతి రంగంలోను బీసీలు దేశాభివృద్ధి కోసం పోరాడుతున్నా రన్నారు. అయినా కొన్ని రంగాల్లో సరైన గుర్తింపు, న్యాయం దక్కడం లేదన్నారు.



విద్య, ఉద్యోగాల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్లు, జాతి ఆధారిత జనగణన, పథకాలు, రుణాలు, శిక్షణ వంటి వాటిలో ప్రధాన్యం ఉండాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యా వృద్ధికి ప్రోత్సాహకాలు అందించాలన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా న్యాయమైన ప్రాతినిధ్యం ప్రతి పార్టీ కల్పించాల న్నారు. మా హక్కులు, మాకు న్యాయం కావాలని అడుగు తున్నామని రమేష్ గౌడ్ అన్నారు. సమానత్వం కోసం పోరాటం అనే లక్ష్యంతో కింది స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.




## నులిపురుగుల నిర్మూలన అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వం అవగా హన పోస్టర్లను అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ గురువారం తన ఛాంబర్ లో మండల వైద్య, విద్యాశాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 20 వరకు జాతీయ నులిపురుగుల నిర్మూలన విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. నులిపురుగుల వల్ల పిల్లలలో అనారోగ్య సమస్యలు, ఎదుగుదల లేకపోవడం ప్రధాన లక్షణాలని, దీనిపై ప్రజలకు, పిల్లలకు విస్తృతంగా అవగా హన కల్పించాలని సూచించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో 131 అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులు 7540, 97 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 30,783 విద్యార్థులు, 29 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు విద్యార్థులు16,861 విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి మనోజ్ , ఏవో శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.






## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

తనకల్లు,మేజర్ న్యూస్ :తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని సూప ర్వైజర్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్స వాల ముగింపు సందర్భంగా గురువారం మండల పరిధి లోని టి. సదుం అంగనవాడి కేంద్రంలో అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వై జర్ లక్ష్మీదేవి మాట్లా డుతూ నేటి ఆధునిక సమాజంలో తల్లులు పిల్లలకు పాలు ఇవ్వడంలో ఆసక్తి చూపడం లేదని అది ఏ మాత్రం తల్లి, బిడ్డ లకు శ్రేయస్కారం కాదన్నారు. మహిళలు తమ ఆరోగ్యం, అందాన్ని దృష్టిలో పెట్టుకొని తమ చంటి పిల్లల పాత పాలు పట్టడం యోగదా యకమైనది కాద న్నారు. ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాల తో పాటు ఏడాది పాటు పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల పౌష్టిక ఆహారంతో పాటు ఆరోగ్యమైన జీవనశైలిని సాగించవచ్చన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగ న్వాడి కేంద్రాలు ద్వారా పౌష్టిక ఆహారము అందించ డం జరుగుతు న్నదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపా ధ్యాయుడు మురళీ ధర్, ఆరోగ్య సిబ్బంది కల్పన, నూర్జహాన్, శైలజ ,అంగన్వాడి కార్యకర్తలు సుశీలమ్మ, ఉమాదేవి, శ్యామల, గణమ్మ, తహరున్, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐ నరేంద్రపై చర్యలు తీసుకోవాలని పాత్రికేయుల నిరసన



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : లేపాక్షి ఎస్ఐ నరేంద్రపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్ట్ లు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు బుధవారం రాత్రి సివిల్ సెటిల్మెంట్ వ్యవహారంలో ఎస్ఐ నరేంద్ర చిలమత్తూరు స్టేషన్ కు వచ్చారు. అదే అంశంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాల యం వద్ద పెద్ద గొడవ జరిగింది. ఈ ఘటనపై వివరాల కోసం మండల పాత్రికేయు లు పోలీసు స్టేషన్కు వెళ్లగా లోపలకు ఎందుకొచ్చారని, బయటకు వెళ్లం డంటూ దురుసుగా ప్రవర్తించారన్నారు. ఈ ఘటనపై మనస్తాపం చెందిన పాత్రికేయులు ఎస్ఐ తీరుపై మండి పడ్డారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అంద జేశారు. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ విరుద్ధంగా ఎస్ఐ వ్యవహరించ డం, స్టేషన్లోనే సెటిల్మెంట్లు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యవహా రంలో పోలీసులు నిందితులకు రక్షణ కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక ఎస్ఐ లేని సమ యంలో ఇన్చార్జిగా ఉన్నప్పటికీ వివాదా లను ప్రోత్సహించేలా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఏడాది కూటమి ప్రభుత్వంలో విలేకరులపై దాడులు పెరిగిపోయాయన్నారు. పాత్రికేయుల జోలికి వస్తే పెద్ద ఎత్తున ఆం దోళనలు చేస్తామ న్నారు. వెంటనే ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్న లిస్టులు పవన్ కుమార్ , ఆంజనే యులు, పవన్ విశ్వనాథ్, నరసిం హారెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాలు, సురేంద్రరెడ్డి, నాగార్జున, వెంకటేష్, రుద్రేశ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం, రక్షాబంధన్ వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో 8, 9 వ తేదీలు సెలవు కావడంతో గురు వారం వరలక్ష్మీ వ్రతం, రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎం.పి శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ.. అందరికీ వరలక్ష్మీ వ్రతం, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి నాడు రాఖీ పండుగ నిర్వహిస్తారన్నారు. అంతేకాకుండా సోదరి సోదరుల ప్రేమకు నిదర్శనంగా ఈ రాఖీని కట్టడం జరుగుతుందని చెప్పారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య అందరికి వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఆచరించాలని, పూజా మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మి దేవి ముఖప్రతిమను అలంకరించి పూజను ఆచరించాలని చెప్పారు. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీ దేవికి సూచించి సౌభాగ్యం మాంగళ్య బలాన్ని వివరించినట్లు ప్రసిద్ధి అని చెప్పారు. అలాగే పాఠశాలలో ప్రత్యేక పూజలను నిర్వహించి తల్లిదండ్రులతో నైవేద్యాలు సమర్పించి మంగళ హారతిని అందించారు. చివరగా విద్యార్థిని- విద్యార్థులకు ప్రసాదం ఇచ్చి ఈ కార్యక్రమాన్నీ ముగించారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

### - ప్రత్యేక బృందాలుగా విడిపోయి నిశితంగా పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్లు

### - ప్రతి వార్డుని పరిశీలించిన ప్రత్యేక బృందం



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో పాటు డిప్యూటీ కలెక్టర్ల బృందం గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిషితంగా పరిశీలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని వారు పరిశీలించారు. ప్రధానంగా ఆయా ఓపి విభాగాలలో అందుబాటులో ఉన్న వైద్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓపి పరిధిలో తప్పనిసరిగా ప్రతిరోజు ఎంతమందిని ఓపిలో వైద్య సేవలకు వచ్చారు తదితర అంశాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా విభాగాలలో అందుబాటులో లేని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై వారు ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మూడు ప్రత్యేక బృందాలుగా విడిపోయి ఆసుపత్రి పరిధిలో ఉన్న అన్ని విభాగాలను ప్రతి చిన్న అంశాన్ని వారు పరిశీలించారు. పరిశుభ్రత, మరుగుదొడ్ల పరిస్థితిపై కూడా ఆరా తీశారు. ఆయా ఓపిల విభాగాలలో కనీసం వైద్యుల హాజరు లేకపోవడంతో వారిపై చర్యలకు నివేదిక అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు వారి పరిశీలన కొనసాగింది. సుదీర్ఘ కాలం పాటు వారు ఆసుపత్రిలో నిష్పంగా పరిశీలన నిర్వహించారు. ఆయా విభాగాలకు సంబంధించిన ఉన్నత వైద్యాధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడంపై వారు సమగ్ర విచారణ చేశారు. ఆయనతోపాటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం వారికి ఆయా విభాగాలకు సంబంధించిన వివరాలను అందించారు. పలు సమస్యలపై వారికి నివేదికలో అందిస్తుంటే ప్రస్తుతం సమస్యలపై కాదని ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై సమగ్ర నివేదికలను అందించాలని ఆదేశించారు.

# సూపర్ సిక్స్ హామీలు సమర్థవంతంగా అమలు..



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం పెద్ద జలాలపురం గ్రామంలో టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి నిర్వహించడం జరిగింది. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సాధించిన ప్రగతి గురించి వివరించారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.సీఎం చంద్రబాబు సమక్షంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తుండటంతో ప్రజలలో ఆనందం వ్యక్తం అవుతున్నదని తెలియజేశారు.అన్నదాత సుఖీభవ పథకం కింద 46,85,838 మంది రైతులకు తొలి విడతగా 7వేల రూపాయలు రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం జమచేసిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ, అనిల్ యాదవ్, బోయ సత్యనారాయణ, చలమయ్య యాదవ్ ,యూనిట్ ఇంఛార్జ్ లు వీరనారాయణ, రాజప్ప, వెంకటనారాయణ, గంగన్న, నాగభూషణ,ఓబులేష్, బాలకృష్ణ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అమడగూరులో హర్ ఘర్ తీరంగా ర్యాలీ

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గురువారం డిఆర్ డి ఏ, ఐకెపి ఆధ్వర్యంలో ఇంటింటా స్వాతంత్ర దినోత్సవం పురస్కరిం చుకుని




జాతీయ జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. సీసీ వెంకటరమణ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి దాదాపు 75 సంవత్స రాలు పైగా గడిచిం దని, స్వాతంత్ర అమరవీరుల గురించి స్కూళ్లలో ఉపాధ్యా యుల బోధనలో పుస్తకాల్లో చదివాము. మహాత్మా గాంధీ, నెహ్రూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, ఇలాంటి మహ నీయులు దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టినట్లు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 25వ తేదీన మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, హరి, అకౌంటెంట్ మమత, అధ్యక్షురాలు ముని రత్నమ్మ, ఎమ్మెస్ సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

## పాము కాటుతో యువకుడు మృతి

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కాలువపల్లి గ్రామానికి చెందిన కురుబ అనిల్ (23) బుధవారం రాత్రి ఇటుక బట్టి దగ్గర పడుకొన్న సమయంలో చెవికి పాము కాటేయడంతో మరణించాడు. తండ్రి నాగేశ్వర్ రావు ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులు తమ పంట పొలాల్లో ఎరువులు వాడాలని ఆత్మ పిడి పద్మలత సూచించారు. గురువారం అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామ రైతు సేవా కేంద్రం పరిధిలో ఏవో వెంకట్ కుమార్ అధ్యక్షతన ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం, పొలం పిలుస్తుది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పిడి ఆత్మ పద్మలత హాజరై మాట్లాడుతూ ట్రైకోడెర్మా విరిడిని రైతులు అన్ని వ్యవసాయ , ఉద్యాన పంటలలో వాడుకోవడం వల్ల వేరుకు , భూమి నుంచి వచ్చే తెగులు నివారించవచ్చని తెలిపారు. ఏవో వెంకట కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు కురిసిన వర్షాలకు పంటలలో ఎరువులను అందించడం వల్ల బాగా దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ముఖ్యంగా కంది ఆముదము మొక్కజొన్న సాగు చేసిన చేసిన రైతులు 20:20 :00:13 , 10 26 26 ఎకరాకు ఒక బస్తా తీసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మల్లికార్జున, అలేఖ్య, గ్రామ ఉద్యాన సహాయకులు గంపరాజు, రైతులు పాల్గొన్నారు.



# పిల్లిగుండ్ల కాలనీలో ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

లేపాక్షి ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీ సమీపంలో గురు వారం ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... లేపాక్షి మండలం కొండూరు గ్రామానికి చెందిన అంజనప్ప చిలమత్తూరు ప్రాంతం నుంచి స్వగ్రామానికి వస్తుండగా పిల్లిగుండ్ల కాలనీ సమీపంలో కాలనీ లోనికి మలుపు తిరుగుతుండగా వెనుక నుంచి వచ్చిన చిలమత్తూరు మండలం ఓబులా పురం గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు కే ఎన్ బాలు అనే వ్యక్తి ఢీకొనడంతో అంజి నప్పకు కుడికాలు విరిగి తీవ్ర గాయాల య్యాయి. మరొక వ్యక్తికి కూడా తీవ్ర గాయాలు అవ్వడంతో స్థానికులు వెంటనే స్పందించి 108 కి సమాచారం అందించగా సమాచారం అందుకున్న అంబు లెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం హిందూ పురం జిల్లా ఆసుప త్రికి తరలించారు.

# ఎంపీడీవో కార్యాలయంలో వైభవంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో వినాయక విగ్రహ గురువారం ఎంపీడీవో రెడ్డప్ప సరస్వతి డిప్యూటీ ఎంపీడీవో విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణలు, వేదమంత్రాలు, మంగళ గణేష సంకీర్తనల మధ్య వైభవంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం మండల నాయకులు పంచాయతీ అధికారులు హాజరై ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు అందచేశారు .

# తనకల్లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా శ్రీనాథ్

తనకల్లు, మేజర్ న్యూస్ : తనకల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా కొక్కంటి క్రాస్ కు చెందిన శ్రీనాథ్ నియామకం అయ్యా రు. తనపై ఎంతో నమ్మకం, విశ్వా సము తో తనకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంపిక చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ, శక్తివంచన లేకుండా మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ఇళ్ల పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పించండి

## – పంచాయతీ కార్యదర్శికి సిపిఐ నాయకుల వినతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: 14 సంవత్సరాలుగా నివాసముంటున్న మా కాలనీ ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సదాశివన్ కాలనీ సిపిఐ నాయకులు గురువారం అక్కంపల్లి పంచాయతీలో జరిగిన మీ సమస్య– మా బాధ్యత కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సదాశివన్ కాలనీలో దాదాపు 200 కుటుంబాలు రేకుల షెడ్లలో నివాసం ఉంటున్నారని, ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసి... పక్క గృహాలు నిర్మించాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో గర్భిణీ స్త్రీలకు , చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రం లేదని , వెంటనే మంజూరు చేయాలని, చదువుకోవడానికి పిల్లలు రాఘానపల్లి ప్రాథమిక పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని, గతంలో వచ్చిన వర్షాలకు సొంత ఖర్చులతో నిర్మించుకున్న చిన్న వంతెన పూర్తిగా నాశనమైందని ,ఇప్పుడు వెళ్లడానికి సరైన మార్గం లేదన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యే వచ్చి చూసి వెళ్లారని తెలిపారు. రేషన్ బియ్యం తెచ్చుకోవడానికి అక్కంపల్లికి పోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని సుమారుగా రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాలని కాలనీలోనే బియ్యం వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి రెడ్డప్ప, కమిటీ సభ్యులు నాగభూషణ, వెంకటేశులు, మహేంద్ర ,అంజి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి నీటి పథకం కార్మికులకు వేతనాలు చెల్లించాలి

## – సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు డిమాండ్

కదిరి టౌన్, మేజర్ న్యూస్: సత్యసాయి నీటి సర ఫరా పథకం కార్మికుల జేఏసీ సమావేశం గురువారం పట్టణం లోని సిపిఎం కార్యాలయంలో నిర్వ హించారు. సమావేశానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు హాజరయ్యారు.

శ్రీ సత్యసాయి నీటి సరఫరా పథకము ద్వారా సుమారు 1000 గ్రామాలకు, 10 లక్షల మంది ప్రజలకు 540 మంది కార్మికుల రేయింబవళ్ళు కష్టపడి తాగు నీటిని అంది స్తున్నారు. కుటుంబ పోషణ, పిల్లల చదు వుల ఖర్చులతో పాటు, ప్రతి దినము ప్రజలకు నీరు ఇవ్వా లంటే కూడ కార్మికుల వేతన కూలీ డబ్బు నుండే ఖర్చులు పెట్టు కొని పైప్లైన్ వెంబడి గ్రామ గ్రామనా తిరగా ల్సి ఉంటుంది. అద నంగా దారి ఖర్చులు ఇవ్వరు. నాలుగు నెలలుగా వేతనము లేకపోతే కుటుంబ ముల పోషణ దేవు డేరుగు, పైప్ లైన్ వెంబడి తిరిగే ఖర్చు లు కూడా లేవని, డ్యూటీలు కూడా చేయ లేకున్నాము. విధి లేని పరిస్థితు లలో, 2025 అగష్టు 11 నుండి సమ్మెకు వెళుతున్నాము. సమ్మె చేసే వరకు అధికా రులకు కానీ, ప్రభుత్వ పెద్దలుకు కానీ నీటి పథకము గురించి పట్టదు. 14 రోజులు ముందే సమ్మె నోటీసు ఇచ్చినా అధికారులు మాట్లాడిన పరిస్థితి కూడా లేదన్నారు. సత్య సాయి బాబా 100 వ జన్మదినం ప్రతిష్ఠ, ప్రజల నీటి అవసరములు గుర్తిం చమని కార్మికులకు మాత్రమే చేబుతు న్నారు. అధికారులు కూడ గుర్తించి, నిధులు కేటాయించి వేతనములు ఇస్తే మేము కూడ మరింత భక్తి శ్రద్దలతో పనుల చేసి ప్రజలకు స్వచ్ఛ మైన నీటినీ అవసరం మేరకు సరఫరా చేయగలమన్నారు. ఈ సంవత్సరము కేవల ము 13.7 కోట్ల రుపాయలు మాత్రమే కేటాయించారు. అది కూడ త్రైమాసిక మునకు 3 కోట్ల ప్రకారము విడుదల చేసేటట్లు చేశారు. నెలకు కోటి రుపాయలు మాత్రమే కేటాయించి, 2025 ఎప్రియల్ నుండి ఒక్క రుపాయి



కూడా విడుదల చేయలేదు. 2020 నాటికే నెలకు 2.1 కోట్ల రుపాయలు నిర్వహణకే ఖర్చు చేశారు. పథకము పాతదయ్యే కొద్ది నిర్వహణ ఖర్చులు పెరుగుతూ పోతూ ఉంటాయి. కానీ రాష్ట్ర స్థాయి అధికారుల నిర్లక్ష్యమో, ప్రభుత్వ పెద్దల అశ్రద్దనో బాబా నీటి పథకముపై తీవ్ర నష్ట ప్రభావితము చేస్తున్నది. బాబా గారి ఆశయము నాకు తూట్లు పడుతు న్నాయి. తమకు సమ్మెకు సమాచా రము తెలియచేస్తు న్నాము. ప్రభుత్వం నీటి పథకము అవశ్యకత సమ్మెకు దారి తీస్తున్న పరిస్థి తులు తెలియచే స్తారని సవినయంగా విన్నవించుకుంటున్నారు. కేటాయించిన బడ్జెట్ నుండి వెంటనే నిధులు విడుదల చేసి, 4 నెలల వేతన ములు వెంటనే ఇవ్వాలని, పథకము సక్రమ నిర్వహణకు అవసరమయ్యే పూర్తి బడ్జెట్ను రాష్ట్ర ప్రభు త్వము కేటాయిం చాలన్నారు. సమావేశంలో ఈ సమావేశంలో సిఐ టియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, జివిల్ నరసింహులు, జేఎస్ యూనియన్ నాయకులు వెంకటేష్, శ్రీను, రామ్మోహన్ రెడ్డి, రామకృష్ణ, చంద్రమోహన్, ఉత్తప్ప, అశోక్, లక్ష్మయ్య నాయక్, మోహన్ శర్మ, పాల్గొన్నారు.

# ఆర్డీటిని కాపాడుకోవడమే లక్ష్యం కావాలి

## – ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి పిలుపు

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం యందు గురువారం ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని కూడేరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆర్డిటి మహిళా సంఘాల గ్రూపులు దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ,,పేద ప్రజల కల్పతరువు, చీకటిలో నుండి పేద ప్రజలను వెలుతురులోకి బయటికి తెచ్చిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అయిన (ఆర్డీటిను) కాపాడుకోవడమే మన అందరి లక్ష్యం కావాలని ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి అన్నారు. కూడేరు మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆర్డీటీని కాపాడుకుందాం,కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయాలంటూ ప్రధాన రహదారిపై ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి ర్యాలీగా బయలుదేరి, స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, డిప్యూటి తాహశీల్దార్ ఉదయ్ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు ఎమ్మార్పీఎస్ లక్ష్మన్న,లత్తవరం చంద్రశేఖర్,కరుట్లపల్లి రమణ,జయ పురం సంజీవ రాయుడు,మారెన్న,అభిరామ్ మాట్లాడుతూ.. ఆర్డీటి స్వచ్ఛంద సంస్థ జిల్లా నుండి తరలిపోతే పేదల బతుకుల్లో చీకట్లుఅలుముకుంటాయన్నారు.ఇప్పటికే నాలుగు లక్షల 71,200 మంది ప్రత్యక్షంగా లబ్ధి పొందారని లక్ష దాకా గృహాలు నిర్మించుకోగా వ్యవసాయ,ఉపాధి,క్రీడా రంగాలలో ఆర్డీటి చేసిన



సేవలుఅమోఘమన్నారు.నిరంతరం పేద ప్రజల మన్ననలు పొందుతున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ స్థాపించిన ఆర్డీటికి కేంద్రంలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కాకుండా అడ్డుకోవడం చాలా బాధాకర మన్నారు. ప్రభుత్వ పరిపాలనకుప్రత్యామ్నాయంగా విద్య,వైద్య రంగాలలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల పేదలకు అనునిత్యం సాయం చేసిందన్నారు. ఎస్సీ,ఎస్టీలను ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో అభివృద్ధి పరచడానికి ఆర్డీటి కృషి మరవరానిదన్నారు.ఘన చరిత్ర కలిగిన ఆర్డీటిని కాపాడుకోవడానికి కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు.కార్యక్రమంలో గ్రామ గ్రామాన నుండి మండల వ్యాప్తంగా ఆర్ డి టి మహిళా సంఘాలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఎంఆర్‌పిఎస్ ముత్యాలు,అంజి,సుబ్బన్న, లక్ష్మీదేవి,అక్కమ్మ, యశోదమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కేజీబీవీ టీచర్ల శిక్షణ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బుక్కరాయ సముద్రం శ్రీ భారతి బీఈడీ కళాశాలలో ఈనెల 3 నుండి 7వ తేదీ వరకు 9 జిల్లాల కేజీబీవీ హిందీ ,ఉర్దూ టీచర్లకు రెసిడెన్షియల్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు హాజరై మాట్లాడుతూ.... శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను బాగా అర్థం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులను సొంత పిల్లలుగా చూడాలన్నారు. అడ్మిషన్లు పెంచడానికి కూడా కృషి చేయాలన్నారు. కేజీబీవీ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అందరూ వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకోవాలని సూచించారు. జీసీడీఓ కవిత మాట్లాడుతూ..... ఈ శిక్షణలో అనంతపురం, శ్రీ సత్య సాయి, నెల్లూరు, కడప, కర్నూలు నంద్యాల, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కేజీబీవీలలో పనిచేస్తున్న 192 మంది హిందీ ,ఉర్దూ టీచర్లు హాజరయ్యారన్నారు. అలాగే ఆర్పీలకు సర్టిఫికెట్లను అందజేసి సన్మానించారు. అనంతరం అందరి ఆధ్వర్యంలో డీఈఓ ను కూడా సన్మానించారు.





## చేనేత వర్గాలకు టీడీపీ అండ

### - చేనేత దినోత్సవంలో ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: చేనేత కార్మికులకు ఏ కష్టమొచ్చినా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 29వ వార్డులో చేనేతలతో కలిసి కేక్ కట్ చేసి, చేనేతలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మీకుల్లో నూటికి 90 శాతం మంది టీడీపీ మద్దతుదారులే అన్నారు. చేనేత దినోత్సవం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేతలకు అండగా నిలుస్తూ చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా తో పాటు స్విఫ్ట్ బండకు నిధులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంతే కాకుండా చేనేతలకు ఏ కష్టం వచ్చినా చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ తో పాటు ఎన్డీయే కూటమి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ పారాళ్లు పురుషోత్తం, కౌన్సిలర్ బుళ్లారి జ్యోతి, బూదూరు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నివేశన స్థలాలు మంజూరు చేయాలి

### - సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి




పామిడి, మేజర్ న్యూస్ : నగర పంచాయతీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను రద్దు చేసి అర్హులందరికీ నివేశన స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి డిమాండ్ చేశారు. సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు పామిడిలో గురువారం 12వ మండల మహాసభలను నిర్వహిం చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి షాదీఖానా వరకూ సీపీఐ నాయకులు, కా ర్యకర్తలు ర్యాలీ చేపట్టారు. మహాసభలో వక్తలు మాట్లాడుతూ... దేశంలో ప్రజా స్వామ్య పాలన అంతరించిపోయిందని, పారిశ్రామిక వేత్తల చేతులలోకి వెళ్లిందని ఆరోపించారు. ఆదాని ఆదాయం, ఆనందం కోసం గతంలో వైసీపీ ప్రభుత్వం అమ్ముడుపోయిందని ధ్వజమెత్తారు. అందువల్లే నేడు రాష్ట్ర ప్రజలపై స్మార్ట్ మీటర్లు ద్వారా ఆర్థికభారం పడుతోందని మండిపడ్డారు. సీపీఐ బడుగు బలహీన వర్గాలు, కర్షకులు, కార్మికులు, పీడిత ప్రజల కోసం ఏర్పడిందన్నారు. పోరాటాలతో ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం సీపీఐ ఆధ్వర్యంలో మరెన్నో పోరాటాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు కే రహీం, మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు చౌడప్ప, ఇమామ్, లోకేష్, రాముడు పాల్గొన్నారు.

## వైకాపా క్షేత్ర స్థాయి కమిటీ ఏర్పాటు

అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 07: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ కరి బసవేశ్వర దేవస్థాన ప్రాంగణం నందు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ మరియు ఎంపీటీసీ నాగభూషణం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మేజర్ అమరాపురం పంచాయతీ వైకాపా క్షేత్రస్థాయి కమిటీ రైతు విభాగం, మహిళా విభాగం, యువత విభాగం వంటి 54 మంది తో కూడిన కమిటీ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైకాపా మహిళా విభాగం కార్యదర్శి మధుమతి రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కష్టపడే ప్రతి వైకాపా కార్యకర్తకి సమచిత స్థానం పార్టీ కల్పిస్తుందని ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా పార్టీ కోసం కష్టపడి, అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం గత 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గురించి ప్రజలకు తెలియజేసే బాధ్యత ముఖ్యంగా యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలానే రాబోవు రోజుల్లో పంచాయతీ పరిధిలోని అన్ని సంక్షేమ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలోనే నిర్ణయాలు తీసుకునే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. రాబోవు రోజుల్లో కార్యకర్తకు ఎక్కువ ప్రాధాన్యత అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇవ్వబోతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణ మూర్తి, సర్పంచ్ గోవిందప్ప, ఎంపీటీసీలు హనుమంతరాయ, నారాయణ గౌడ్, వైస్ సర్పంచ్ వెంకటరమణప్ప, మాజీ సర్పంచ్ ప్రసాద్, నారాయణప్ప, జీకే నరసింహమూర్తి, ఉప్పార్లపల్లి శివన్న, ఉదుగూరు నాగరాజు, రామచంద్రప్ప, మెంబర్ సిద్దేశ్, వీరాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ వేగవంతం చేయండి..

### కలెక్టర్ టిఎస్ చేతన్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకై భూసేకరణ వేగవం తం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. గురు వారం కలెక్టర్ కార్యాలయంలో సోలార్ పవర్ ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను పొందిన తర్వాత సమగ్ర నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ అధికారులు, నెడ్‌క్యాప్ అధికారులు, వివిధ సోలార్ పవర్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య కరుణించవా అంటూ వర్షం కోసం ప్రత్యేక పూజలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం పరిధిలోని గోవిందరాయుని పేట గ్రామంలో అయోధ్య రామయ్య కరుణించవ య్యా అంటూ వర్షం కోసం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలోను పూజలు చేసి భక్తి శ్రద్ధలతో వర్షం కోసం గ్రామస్తులంతా భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు,గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపుగా మూడు నెలల నుంచి వర్షాలు లేకపోవడంతో గతంలో విరాటపర్వం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రోజంతా ప్రత్యేక భజనలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు.

## నేటి నుంచి క్రికెట్ టోర్నీ..

మడకశిర మేజర్ న్యూస్:. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నేటి నుండి మూడు రోజులపాటు లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ నాగేంద్ర తెలిపారు. ఫైనల్ మ్యాచ్ 15వ తేదీన జరుగుతుందని తెలిపారు క్రీడల్లో గెలుపొందిన వారికి విన్నర్స్ జట్టుకు 15000 రూపాయలు రన్నర్స్ జట్టుకు పదివేల రూపాయలు నగదు తో పాటు ట్రోఫీలను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా అందజేస్తారని తెలిపారు, ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రంగస్వామిని పరామర్శించిన తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దిగువచ్చంపల్లి గ్రామానికి చెందిన తెదేపా బుద్ధి ఇంచార్జ్ రంగ స్వామి అనారోగ్యం తో బాధపడుతూ ఇటీవలే ఆసుపత్రి నుండి విశ్రాంతి నిమిత్తం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గ్రామానికి చేరుకుని బూత్ ఇంచార్జ్ రంగస్వామిని పరామర్శిం చారు. అనంతరం ఆయన రంగస్వామి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రంగస్వామికి ఆయన ధైర్యం చెబుతూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ,,, మీడియా కో ఆర్డినేటర్ రవి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు రాధమ్మ, నాయకులు నరసింహారెడ్డి, కిష్టప్ప, రామకృష్ణప్ప, వెంకటాద్రి, శివప్ప, శ్రీరామప్ప, వెంకటేశులు, ముద్ద రంగప్ప, రంగప్ప రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

### - ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పిఎల్ లక్ష్మీ నరసింహులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : చేనేతల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తోనే సాధ్యమని ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎల్. లక్ష్మీనరసింహులు పేర్కొన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవను పురస్కరించుకొని గురువారం నగరంలో కలెక్టర్ కార్యాలయం నుండి ఆప్కో ఆఫీసు వరకు నేతన్నలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభను చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు హాజరై మాట్లాడుతూ చేనేతల అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ తోనే సాధ్యమన్నారు.11వ జాతీయ చేనేత దినోత్సవం సం దర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం నేతన్నల బాగు కొరకు వరాల జల్లులను కురిపించిందని హర్షం వ్యక్తం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7న నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెన్నై నగరంలో 2015న ప్రకటించడం జరిగింద న్నారు. చేనేతలు పండుగలా నిర్వహించడం జరిగింది.కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేనేత మగ్గాలు నేస్తున్నటువంటి నేతన్నలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తును ప్రకటించడం ఆనందించదగ్గ విషయం అన్నారు. చేనేతలకు బ్రాండ్ అంబాసిడర్ నారా లోకేష్ ని తెలిపారు. రాబోయే కాలంలో మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం నారా లోకేష్ నేతన్నలకు కల్పిస్తారని తద్వారా ఉత్పత్తి అధికంగా చేసి, ఉత్పత్తులకు డిమాండ్ ను కల్పించే ఆలోచనలో కూడా ఉండడం శుభపరిణామమని కొనియా డారు. చేనేత జోలి శాఖ మంత్రి సవిత చేనేతలపై దృష్టి సారించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి క్లస్టర్ల ఏర్పాటు కృషి చేయడం అభినందనీయమని, మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చేనేత కళాకారులను శాలువాలు రేషం హారాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార అధికారిని అరుణకుమారి,జౌళి శాఖ అభివృద్ధి అధికారి బసవరాజు, చేనేత సంఘం నేత నరసింహులు, ఏ.ఎం.ఓ శివప్రసాద్, ఏ.డి.ఓ.లు మురళి, కాంతారావు,రాఘవేందర్ రెడ్డి, పూల శ్రీనివాసులు, యాడికి గోపాల్, చేనేత సహకార సొసైటీ అధ్యక్షులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడం శుభపరిణామం

### టిడిపి రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆనంద్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నాయీబ్రాహ్మణుల ఆర్థిక స్థితిగతులను అవగతం చేసుకొని కూటమి ప్రభుత్వం వారి సెలూన్ షాపులకు 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ప్రకటించడం శుభ పరిణామం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రికి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు నాయీబ్రాహ్మణుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల నాయీబ్రాహ్మణులు రుణపడి ఉంటారని ఆత్మకూరు ఆనంద్ అన్నారు.



## ఆప్యాయ పలకరింపు

### – మాజీ కార్పొరేటర్ నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ ఇంటికి సోమిశెట్టి వెంకటేశ్వర్లు

అనంతపురం, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మహిళా నగర్ నగర అధ్యక్షురాలు విజయశ్రీ ఇంటికి గురువారం అనంతపురం పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు హాజరై పలకరింపు. విజయ శ్రీ రెడ్డి దంపతులు ఆయన ఆహ్వానాన్ని సాధరంగా స్వాగతించి శాలవా కప్పి పుష్ప గుచ్ఛేము తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విజయశ్రీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బూత్ కన్వీనర్ రామాంజనేయులు, ఎల్వీనగర్ సీన మెడికల్ బాబా, సురేష్, మహబూబ్ బాషా, సంజీవ్ కుమార్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో అధ్యక్షుడు గణేష్‌కు రాఖీ కట్టిన ఓం శాంతి బ్రహ్మ కుమారి



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని ఓంశాంతి బ్రహ్మకుమారి ఈశ్వరి విద్యాలయంలో ఓంశాంతి బ్రహ్మకుమారి స్థానిక మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మరియు వారి సన్నిహితులు క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, డీలర్ సంఘం అధ్యక్షుడు బంగారు పాల్యం తిప్పేస్వామి, నిరంజన్, మంజునాథ్, ఓం శాంతి సభ్యులు వీరగ్యాతరయప్ప, ఉపాధ్యాయుడు తిప్పే స్వామి లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పండుగ, దీనినే రక్షా బంధన్ అని కూడా అంటారని, ఇది సోదరి, సోదరుల మధ్య గల అనుబంధానికి ప్రతీక. ఈ పండుగను శ్రావణమాసంలో పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ రోజున, సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ అనే దారాన్ని కట్టి, వారిద్దరి మధ్య ప్రేమ, ఆప్యాయతలను గుర్తుచేసుకుంటుంది. సోదరుడు తన సోదరిని రక్షిస్తానని, ఆమెకు అండగా ఉంటానని వాగ్దానం చేస్తాడని విషయం తెలియజేశారు.

## ప్రతిభ పురస్కారాలు అందజేసిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఈరోజు పోలీసు పిల్లలు 2024 / 25 సంవత్సరానికి గాను పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు అత్యున్నత మార్కుల సాధించినందుకు గాను విద్యార్థులకు ప్రోత్సాహంగా ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది అందులో భాగంగా నగరానికి చెందిన ఈ.నాగేంద్ర ఏఆర్ కానిస్టేబుల్ (%రాజ.చీశీ%.1000) కుమారుడు మరియు కుమార్తె అయిన ఈ.రాంచరణ్ ఇంటర్మీడియట్ మార్కులు 973(%ు అబఅఎవతీ% :2549209946 ) మరియు ఈ.దీక్షిత పదవ తరగతి నందు 529 ( %ు అబఅఎవతీ%:2525100105 )మార్కులు సాధించినందుకు గాను పదివేల రూపాయల నగదు చెక్కును అందజేయడం జరిగింది. ఇద్దరి విద్యార్థులను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ నాగేంద్ర జిల్లా ఎస్పీ జగదీష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## మట్కా బీటర్ల అరెస్టు – నగదు స్వాధీనం.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మంది మట్కానిర్వహిస్తూ ఉండగా,పక్కా సమాచారం తో సీఐ శ్రీకాంత్ యాదవ్, వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మట్కా చీటీలు, 1,50,000 నగదు స్వాధీనం చేసుకున్నారు .వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని సిఐ శ్రీకాంత్ యాదవ్ తెలియజేశారు.

## ఇళ్లపైకప్పులను తాకుతున్న విద్యుత్ తీగలు

### – నిద్ర వ్యవస్థలో విద్యుత్ అధికారులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని చేపల కాలనీలో సిపిఐ పార్టీ బృందం ప్రజా సమస్యల పై గురువారం పరిశీలన చేయగా చేపల కాలనీలో ఇంటికి సరఫరా చేసే విద్యుత్ లైన్లు ఇంటి మిద్దెలను తాకుతూ ఉన్నాయి. మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్ మాట్లాడుతూ ఈ సమస్య గురించి స్థానికులను అడగగా కాలనీవాసులు ఈ విద్యుత్ లైన్ వలన ఇంటి మిద్దె పైకి ఎక్కడానికి భయంగా ఉందని వర్షం వచ్చినప్పుడు మిద్దె ఎక్కి గావాచులు ముచ్చాలన్న బట్టలు ఆరేసుకోవాలన్న భయంగా ఉందని చిన్న పిల్లలు ఆడుకుంటూ పైకెక్కినప్పుడు విద్యుత్ వైర్లను తాకి ఎక్కడ ప్రాణ హాని జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. స్థానికులు దీని గురించి విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు అర్జీలు సమర్పించిన ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు. గాలిలో దీపం లాగా మా ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని జీవిస్తున్నామని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కావున విద్యుత్ అధికారులు చేపల కాలనీ ఊరి బయట ఉన్నందున గాలులు బలంగా వీస్తాయి, దీని వలన వైర్లు తెగిపోవచ్చు మరియు వర్షాకాలం దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన ఆ విద్యుత్ లైను మరమ్మత్తు చేయవలసిందిగా అలాగే పట్టణంలో విద్యుత్ వైర్లు కూడా షార్ట్ సర్క్యూట్ వల్ల తెగిపోతున్నాయని వీటిని కూడా సరి చేయాలని సిపిఐ పార్టీగా హెచ్చరిస్తున్నామన్నారు. అలా చేయని యెడల విద్యుత్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఆందోళన చేస్తాం. ఇందులో పాల్గొన్న వారు పట్టణ సహాయ కార్యదర్శి జిఎం భాషా, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్ ఖలీల్ సాబ్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ వార్షికోత్సవం

### – ముఖ్య అతిథులుగా విచ్చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎల్కెపి కార్యదర్శి పద్మజ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : విద్యారంగంలో గత మూడు దశాబ్దాలకు పైగా విశేష సేవలందిస్తున్న జయం ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ వార్షికోత్సవ వేడుకలు గురువారం స్థానిక జయమనెమ్మ కళ్యాణ మండపంలో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాసంస్థల కరస్పాండెంట్ పత్తి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎల్కెపి కార్యదర్శి పద్మజ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... విద్యా రంగానికి పత్తి కుటుంబం అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. మూడు దశాబ్దాలకు పైగా వారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించి వారు జీవితంలో అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడేలా కృషి చేశారన్నారు. శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు ఇప్పుడు దేశవ్యాప్తంగా పేరెన్నిక గన్న వివిధ ఆస్పత్రుల్లో సేవలందిస్తుండడం అభినందనీయం అన్నారు. పత్తి చంద్రశేఖర్ కార్య దక్షత కలిగిన వ్యక్తి అని, ఆయన ఆధ్వర్యంలో ఈ విద్యాసంస్థలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని విద్యార్థులకు ఎంతో విద్య చేయూతని అందిస్తాయి అనడంలో సందేహమే లేదని మాజీ మంత్రి పల్లె



రఘునాథ్ రెడ్డి అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం జిల్లాలో పర్యటన..

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన చేయనుందని తెలిపారు. నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి క్షేత్రస్థాయిలో అవసరమైన వివరాలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో జరిగిన కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి విజయగాధల వివరాలను వారికి తెలపాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, మండల, గ్రామ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాతీయస్థాయి మానిటర్ టీంకి సహకారం అందించాలన్నారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆస్వాస్ యోజన (గ్రామీన్), జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం , దయాల్ అంతోదయ యోజన – , ప్రధానమంత్రి గ్రామ సరోవరం పథకం , పార్లమెంట్ ఆదర్శ్ గ్రామ యోజన , ప్రధానమంత్రి వ్యవసాయ సంజయ్ పథకం వాటర్ షెడ్ అభివృద్ధి , డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల సర్వే మరియు మ్యాపింగ్ పథకాలను నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యవేక్షణ చేయనుందని తెలిపారు. ఈనెల 13వ తేదీన జిల్లాలో పర్యటన ముగించుకుని క్షేత్రస్థాయిలో వారు గమనించిన విషయాలు, అంశాల గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తారు.



**వరలక్ష్మి వ్రతం ప్రభావం..**
అయినా వెనకాడని మహిళామణులు

**కిక్కిరిసిన మార్కెట్లు...**

## ఆకాశాన్ని అంటిన పూల ధరలు

# అగ్నిపూలు

శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో అనంతపురంలోని పాతూరు, కొత్తూరు మార్కెట్ లు జనసందోహంతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా పూల ధరలు ఆకాశాన్ని అంటడంతో కొనుగోలుదారుల జేబులకు చిల్లులు తప్పలేదు. సర్వ శుభాలను ప్రసాదించే అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించడంతో పాటు తమ తమ గృహాల్లో వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తూ.. మహిళలు దాదాపు తొమ్మిది రకాల పూలతో పూజగదిని అలంకరిస్తారు. అదేవిధంగా ముత్తయిదువులను ఇంటికి ఆహ్వానించి వారిని లక్ష్మీదేవిగా భావిస్తూ.. పసుపు కుంకుమ, పూలు, పండ్లు, తాంబూలం అందించి ఆశీర్వాదం తీసుకుంటారు. ఈ క్రమంలో వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పూలను కొనుగోలు చేయాల్సి వచ్చింది. డిమాండ్ ని దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు అమాంతంగా పూల ధరలను పెంచి వేశారు. అయినప్పటికీ.. మహిళలు అమ్మవారిపై ఉన్న భక్తితో ధరలకు వెనకాడకుండా పూలను ఇతర పూజ సామాగ్రిని కొనుగోలు చేయడం విశేషం.

**అనంతపురం సిటీ/ మేజర్ న్యూస్ ప్రతినిధి**



చెండు పూలు కేజీ రూ. 120
గులాబి పూలు కేజీ రూ. 400
గుండుమల్లెలు కేజీ రూ. 800
చామంతి కేజీ రూ.350
కనకాంబరం కేజీ రూ.1,000
మల్లె మొగ్గలు కేజీ రూ.900
పూలదండలు రూ. 200, 400, 500, 600



## విద్యార్థినులకు యూనిఫామ్ అందజేసిన ప్రధానోపాధ్యాయులు టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రసాద్ టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో పీర్ ఎడ్యుకేటర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పీర్ ఎడ్యుకేటర్ కార్యక్రమం కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులను, ఇద్దరు విద్యార్థినులను, ఎస్సీ కాలనీ ఎంపీపీ స్కూల్ నందు ఇద్దరు విద్యార్థులను అలాగే కేజీబీవీ పాఠశాల నందు ముగ్గురు విద్యార్థినులను ఎంపిక చేసి వారికి యూనిఫామ్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఎన్ఎం విద్యార్థి నులకు ఆరోగ్యం మీద అవగాహన కల్పించి, రోగాలు రాకుండా ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలో తెలియజేశారు. పాఠశాలలో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే పాఠశాల నందు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, శేఖర్ పిఈటి గోపాల్ రెడ్డి, ఏఎన్ఎం రాధా, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ కు ఆమోదంపై హర్షం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : రాష్ట్ర మంత్రి మండల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణులకు వచ్చి విద్యుత్ 150యూనిట్లు నుండి 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇవ్వాలని ఆమోదం తెలపడంపై పట్ల రాయలసీమ న్యాయ బ్రాహ్మణుల సంక్షేమ సంఘం కన్వీనర్ ధనుంజయ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీనీ నిలుపెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణుల ప్రెసిడెంట్ రుషి వర్మ, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్ పై దాడిని ఖండించిన వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర శాసన మండల సభ్యులు రమేష్ యాదవ్ పై టిడిపి వారు దాడి చేయడం హేయమైన చర్య అని వైయస్సార్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొంటూ ఈ దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దాడి రమేష్ యాదవ్ పై జరిగిన దాడి మాత్రమే కాదని రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల మీద జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదన్నారు. వైసీపీ బీసీలకు పెద్ద పీట వేస్తూ బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి రమేష్ ను గుర్తించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తిపై దాడిని వైఎస్ఆర్సిపి వ్యతిరేకిస్తుందని తెలిపారు పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలన్నారు. ఈ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ తలారి మస్తానప్ప ప్రమాణ స్వీకారం

### హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : ఇటీవల గుంతకల్లు సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ఎన్నికైన టీడీపీ సీనియర్ నాయకుడు తలారి మస్తానప్ప గురువారం గుంతకల్లు పట్టణం నందు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా అజంతా సర్కిల్ నుండి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి వారి సోదరులకు తలారి మస్తానప్ప గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి వేలాది మంది కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి ఆంధ్రాబ్యాంక్ పక్కన వున్న సహకార బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన సభలో తలారి మస్తానప్ప సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలనుండి కష్టపడుతూ వచ్చిన సీనియర్ నాయకుడు తలారి మస్తానప్పకి ఈ పదవి రావడం ఎంతో సంతోషం అని కచ్చితంగా పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. అనంతరం తలారి మాస్తానప్ప మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవాదములు అని తెలుపుతూ బావోద్వేగానికి లోనయ్యారు. ఇవి బాధతో వచ్చిన కన్నీళ్లు కాదు ఆనంద భాష్పలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు, మరియు కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు శివన్నకు తుది వీడ్కోలు

### సిపిఐ రాష్ట్ర నాయకులు డి జగదీష్, పార్టీ శ్రేణులు నివాళులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : పట్టణంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. శివన్నకు గురువారం ఉరవకొండలో ఆత్మీయులు, కుటుంబసభ్యులు, సీపీఐ, సీపీఎం, టిడిపి, వైయస్సార్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల శ్రేణులు, కమ్యూనిస్టు భావజాల ప్రియులు, అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా తుది వీడ్కోలు పలికారు. ఉదయం 10 గంటలకు ఇంటి వద్ద ప్రారంభమైన అంతిమయాత్ర పట్టణంలో పలు ప్రాంతాల గుండా కొనసాగింది. శివన్న అమర హై, ఆయన యొక్క ఆశయాలను కొనసాగిస్తామంటూ పార్టీ శ్రేణులు నినాదాలు ఇస్తూ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కమ్యూనిస్టు శ్రేణులు, అభిమానులు అశ్రు నయనాల మధ్య శివన్న అంత్యక్రియలను నిర్వహించారు. అంతకుముందు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సిపిఐ పార్టీ అనుబంధం మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, అధ్యక్షులు పార్వతీ ప్రసాద్ కామ్రేడ్ శివన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీకి శివన్న చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ అంతిమయాత్ర కార్యక్రమంలో ఉరవకొండ నియోజక వర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మల్లికార్జున, పార్టీ నాయకులు చెన్నారాయుడు, సుల్తాన్, రమణ, శ్రీధర్, వెంకటేశులు, గన్నే మల్లేష్,పురిడి తిప్పయ్య, వనజాక్షి, వన్నూరమ్మ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు...

## -ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా గడువుతీరక ముందే సకాలంలో, ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జీరో పావర్టీ పి4కి సంబంధించి మార్గదర్శుల గుర్తింపును వేగవంతం చేయాలని, ఇందులో వెనుకబడిన ఆయా మండలాల అధికారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకురావాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆదేశించారు.



# ఘనంగా ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా ప్లీనరీ సమావేశాలు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం కేంద్రంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా కేంద్ర సమావేశాలు నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులో ఏర్పాటు చేయాలని,నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రహరీ గోడలు లేని పాఠశాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని తెలిపారు.శింగనమల నియోజకవర్గంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత పెద్దమ్మ ఇంట్లోనే చోరీ చేసిన ఇద్దరు వ్యక్తులు

## - 24 గంటలు తిరగకుండానే పోలీసులకు దొరికిపోయారు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జరిగిన ఈ చోరీ కేసుకు సంబంధించిన వివరాల్ని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరించారు. చేపలకాలనీలో ఉన్న తిప్పక్క కూరగాయల వ్యాపారం నిమిత్తం 6వ తేది తెల్లవారుజామున ఇంటికి తాళం వేసి.. వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులకొట్టి చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న 3.30లక్షల నగదు, 6తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఉదయం 7గంటలకు తిప్పక్క ఇంటికి వచ్చి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి.. తనకు తమ చెల్లెలు కుమారులపైనే అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పక్కా ప్లాన్ ప్రకారం ముసలమ్మకట్ట వద్ద ఉన్న వైఎస్ఆర్ జంక్షన్ వద్ద గాజుల ఇంద్రసేనా రెడ్డి, గాజుల శశి కుమార్ రెడ్డిలను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి చోరీ చేసిన డబ్బు, నగదును స్వాధీనం చేసుకున్నారు. కుటుంబకలహాలు, డబ్బు ఆశతోనే ఈ చోరీ



జరిగిందని డీఎస్పీ వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో సీఐ పుల్లయ్య, ఎస్సై రాంప్రసాద్, ట్రైన్ ఎస్సై కళ్యాణ్ ఏఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది స్వప్న, శ్రీనివాస్, వారధి,శ్రీకాంత్, మెహటాఫ్,గోపాల్ యాదవ్, నాగేంద్ర, నవీన్ బాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొడిమి జర్నలిస్టు కాలనీలో యువకుడు అదృశ్యం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని జర్నలిస్టు కాలనీలో నివాసముండే శీను నాయక్ (20) ఉదయం నుంచి కనపడకపోవడంతో, బంధువులు, రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

# దాడిలో గాయపడ్డ వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తులు వైసీపీ కార్యకర్తలు గద్దం పరమేష్, షబ్బీర్ పై బుధవారం రాత్రి దాడి చేశారు. విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి గురువారం బాధితుల నివాసానికి వెళ్లి పరామర్శించారు. జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా కల్పించారు.అనంతరం అనంతపురం లోని శ్రీ 7 కన్వెన్షన్ లో జరిగిన వివాహవేడుకలో ఆయన పాల్గొన్నారు.

# శ్రీ జిహేశ్వర మహారాజ్ ఘనంగా జయంతి వేడుకలు

## - పురవీధుల గుండా శ్రీ జిహేశ్వర మహారాజ్ చిత్రపటాన్నిఊరేగించిన స్వకుల సాలి సమాజ సభ్యులు

## - ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి,మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని అంబాభవాని దేవాలయంలో శ్రీ జిహేశ్వర్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పురవీధుల గుండాశ్రీ జిహేశ్వర్ మహారాజ్ చిత్రపటాన్ని ఊరేగింపు తో మహిళలు కోలాటం ఆడుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలతో ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. అలాగే పదవ తరగతి,ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ను జేసీ చేతుల మీదుగా ప్రోత్సాహకన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ స్వకుల సాలి సమాజ సభ్యులు చాలా మృదు స్వభావులని,చాలా మంచివారని మీరంటే నాకు చాలా ఇష్టం అన్నారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం విందు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్వకుల సాలి




సమాజ రాష్ట్ర అధ్యక్షులు కాంబ్లె నాగేష్ తాడిపత్రి స్వకుల సాలి సమాజ ప్రెసిడెంట్ కేందోలే చంద్రశేఖర్ స్వకుల సాలి సమాజ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శారద, మహిళా మండలి సభ్యులు, స్వకుల సాలి సమాజ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేనేత రంగం అభివృద్ధి కోసం నా సహకారం ఎప్పటికీ ఉంటుంది

## - చేనేత కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్:చేనేత రంగం అభివృద్ధి కోసం నా సహకారం ఎప్పటికీ ఉంటుంది అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు.జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని యాడికి మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే జేసీ మాట్లాడుతూ చేనేత రంగం కార్మికుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నారు. అలాగే చేనేత రంగం అభివృద్ధి కోసం మీ సలహాలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చేనేత కార్మికుల అభివృద్ధి కోసం నా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. త్వరలోనే చేనేత కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నానని, నేతన్నలు ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం చేనేత రంగ కార్మికులు నేసిన పట్టు వస్త్రాలు, పరికరాలను వీక్షించారు.



# హత్యాయత్నం కేసులో 5గురు అరెస్టు

## - కత్తులు,కట్టెలు స్వాధీనం

తాడిపత్రి,మేజర్ న్యూస్:హత్యాయత్నం కేసులో 5 గురుని రూరల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఏఎస్పి రోహిత్ కుమార్, సీఐ శివగంగాధర్ రెడ్డి ఆదేశాల మేరకు అరెస్టు చేసినట్లు ఎస్సై ధరణి బాబు పేర్కొన్నారు. వివరాల మేరకు మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ పరిస ప్రాంతాల్లో బండల ఫ్యాక్టరీ వద్ద ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పంపినట్లు ఎస్సై ధరణి బాబు తెలిపారు. నిందితుల నుంచి 3 కత్తులు, 3 కట్టెలు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.



# ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

తాడిపత్రి,మేజర్ న్యూస్ : తాడిపత్రి మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం గురువారంజరిగింది. ఈ సందర్భంగా పనిచేసే బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని లను ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న మల్లికార్జున, నాగేశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్, నాగ శేఖర్, విజయ్ కుమారి, ప్రభావతి వారిని ఎంఈఓ 2 రామ గోవిందా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించి వీక్ దోల్ పలికారు. అనంతరం వారు పాఠశాల అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ రాంబాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సుబ్బారావు, రమాదేవి, పద్మజ, పుల్లయ్య, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

